# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





క్రీడాకారుల జీవితభద్రతకుకూటమి భరోసా.!


విజయవాడ | సంపుటి:14 | సంచిక:03 | ఆదివారం | మే 04, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


## అమరావతి పున: ప్రారంభంపై ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు పోస్టులు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అమరావతి పున: ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, ఎపి సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

ప్రధానమంత్రి మోడి పోస్టు ....

" అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉంది. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శ నికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయన కున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను "అని ప్రధాని మోడి ఎక్స్‌లో పేర్కొన్నారు.

సిఎం చంద్రబాబు పోస్టు ...

" రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభు త్వ యంత్రాంగానికి, అధికారులకు, మం త్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. " అని చంద్రబాబు పేర్కొన్నారు.

## బెంగళూరులో ఫుల్ టైమ్, తాడేపల్లి ప్యాలెస్‌లో పార్ట్ టైమ్ ఉండే జగన్‌కు రాష్ట్రం గురించి ఏమి తెలుసు?



### ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తున్నాం: మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభుమి ప్రతినిధి,అమరావతి: ఐదేళ్ళ వైసీపీ పాలనలో పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా వారి కష్టం నుంచి కూడా కమీషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైసీపీ నేతలది. మట్టిని దైవంగా, పైరుని ప్రాణంగా భావించే రైతన్న గత ఐదేళ్ళలో వైసీపీ నేతల చర్యలతో ఒక్క రోజు కూడా సంతోషంగా ఉన్న దాఖలాలు లేవు. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలన్నా వైసీపీ నేతలకు జే ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి నాడు ఉండేది. నేడు పంటలను నేరుగా అమ్ముకోవడంతో పాటు 24 గంటల్లోపు చెల్లింపులు చేస్తూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. మార్కెట్ లో ధర తక్కువ ఉన్న పంటలకు మార్క్ ఫెడ్ ద్వారా, ఇతర శాఖల ద్వారా కొనుగోలు చేస్తూ రైతుల్ని ఆదుకుంటున్న విషయం ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి చూస్తే తెలుస్తుంది.

మిర్చికి MIP ధర 11,781 ఉంటే ప్రస్తుత మార్కెట్ లో ధర 13,300 పలుకుతుంది .

మిగతా 2లో

## మీరు కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?

-రైతుల కష్టాలు పట్టవా? అంటూ ప్రభుత్వంపై జగన్ ఫైర్

-ప్రభుత్వం మార్కెట్లో జోక్యం చేసుకోవడం లేదని విమర్శ

-మిర్చి కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందంటూ ఆగ్రహం



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:- రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి గోడును పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు.

మిగతా 2లో

## అమరావతి సభ విజయవంతమైనందుకు ప్రజలు సంతోషించారు

-గత పాలకులు అమరావతిని భ్రమరావతి అని ఎద్దేవ చేశారు

-ప్రధాన మంత్రే స్వయంగా ముఖ్యమంత్రి పనితనానికి కితాబిచ్చారు

-రాబోయే కాలంలో ఏఐ, ఐటీ, క్యాంటం కంప్యూంటింగ్ లకు కేరాఫ్ గా అమరావతి

-ప్రపంచంలో అమరావతి నెంబర్ వన్ సిటీగా అవతరించనుంది

2

## రాజధాని పేరుతో చంద్రబాబు భారీ దోపిడీ

- అమరావతి కోసం తాజాగా రూ.52 వేల కోట్ల అప్పులు
- రాజధానిని విధ్వంసం చేస్తున్నది చంద్రబాబే మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం
-విభజన సమయంలో ఆర్థికంగా గాయపడిన రాష్ట్రం మనది
- 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులను నిలువునా దగా చేసిన చంద్రబాబు



- తాజాగా మరో 45 వేల ఎకరాల రైతులను మోసగించే కార్యక్రమం
- వీటిపై ప్రశ్నిస్తే అమరావతికి వ్యతిరేకమంటూ మాపై బురదచల్లుతున్నారు
- సెల్ఫ్ సస్టెన్ రాజధానికి రూ.52 వేల కోట్ల అప్పులు ఎందుకు?
- ప్రజల ఆర్థిక స్థితిగతులను తాకట్టు పెట్టి చంద్రబాబు చేస్తున్న చారిత్రాత్మక తప్పిదం
- నిర్మాణ సంస్థల నుంచి కమీషన్లు దండుకోవడమే లక్ష్యం
-మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం

2



రాష్ట్రంలో భిన్నమైన పరిస్థితి ఉంటుంది

-రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ

2




ప్రజాభూమి

**పాక్ నుండి దిగుమతులు నిషేధం.. ఓడలు రావొద్దు : భారత్**

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ కు మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ .... భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా మొదట సింధూ నదీ జలాలను నిలిపివేయడంతో పాటు మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చే దిగుమతులపై నిషేధం విధిస్తూ ... కేంద్ర వాణిజ్య శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ తరువాత భారత సముద్ర జలాలపై ఆంక్షలు విధించింది.




ఇందులో భాగంగా భారత్‌కు చెందిన ఓడలు పాకిస్తాన్ ఓడరేవులకు వెళ్లకూడదని తేల్చి చెప్పింది. అలాగే పాక్ ఓడలు భారత ఓడరేవులకు రాకూడదని ఆంక్షలు విధించింది. ఉగ్రదాడి నేపథ్యంలో భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే సముద్ర జలాలపై ఆంక్షలు విధింపు నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భారత ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.

## రాష్ట్రంలో భిన్నమైన పరిస్థితి ఉంటుంది

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:

రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు బుధవారం వరకు కొనసాగనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. ఆదివారం (04-05-25)శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మరియు సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు. బలమైన ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మరోవైపు రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5°C - 43°C మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు.శనివారం తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.8°C,ప్రకాశం జిల్లా బోట్లగూడూరు 41.5°C, పల్నాడు క్రోసూరు 41°C చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు.ఎండతీవ్రంగా ఉండి బయటకు వెళ్లేప్పుడు తలకు టోపి, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు ఉపయోగించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

## మీరు కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?

మొదటిపేజీ తరువాయి

"చంద్రబాబు గారూ... కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? చంద్రబాబు గారూ... మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు.

మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా? ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ స్పష్టం చేశారు.

## నియోజకవర్గాన్ని ప్రగతి పదాన నడిపిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాభూమి పలాస:



చెప్పారంటే కచ్చితంగా చేస్తారంటే. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా ముందుకెళ్తూ అసాధ్యాలను సుసాధ్యాలుగా చేస్తూ విపక్షాలను కూడా విస్మయానికి గురి చేస్తున్న నేత గౌతు శిరీష ఎన్నికలకు ముందు ఈ ప్రాంతంలోని ప్రతి సమస్యను పరిష్కరించస్తానని ఆమె ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఏడాది కాకమునుపే ప్రధాన సమస్యలను ఓ కొలిక్కి తీసుకొచ్చిన మేధాసంపత్యామీ సొంత అన్నదాత బాగుంటేనే సమాజం బాగుంటుందని యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని సంకల్పి ంచుకొన ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని అనే నినాదించుకొని రైతన్నకు అండగా నిలిచింది నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదాలను పంపడంతో పాటు మెగా జాబు మేళాలు నిర్వహించి యువతకు ఉపాధినిచ్చి ఆ కుటుంబాల్లో వెలుగులు నింపాలని సదాశయం ఎమ్మెల్యే గౌతు శిరీష ఇదిలా ఉండగా ఉద్దాన ప్రాంతానికి ముఖద్వారంగ పిలవబడ తాళభద్ర ఎల్సి గేట కారణంగా గంటల తరబడి ప్రయాణికులు నిలిచిపోతున్న సందర్భాన్ని రైతు శిరీష గుర్తించారు అత్యవసర సమయాలు ట్రైన్ ట్రాఫిక్ తో అత్యవసర సమయాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ఈ ప్రాంతంల నిర్మించేందుకు 2018 టిడిపి హయాంలో ఈ బ్రిడ్జి నిర్మాణానికి లైవ్ క్లియర్ అయింది అప్పట్లో 50% వాటా 50 శాతం రాష్ట్రం వాటా ప్రతిపాదిక పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అనంతరం టిడిపి వాటమీ పాలవడం వైసిపి గద్యం ఎక్కడం చకచక జరిగిపోయాయి తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ అంశం జోలికి అస్సలు పోలేదు కనీసం బ్రిడ్జి మంజూరు అయిందన్న విషయాన్ని కూడా అప్పటి ప్రజాప్రతినిధి గుర్తించలేదని విమర్శలు ఉన్నాయి ప్రచార ఆర్భాటాలకు తప్ప ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయనకు తీరిక లేకపోయినా ఆరోపణలు కూడా ఎక్కడ చక్కెరలు కొట్టాయి అయితే కూటమి ప్రవృత్తుల అధికారంలోకి రావడం పలాస ఎమ్మెల్యేగా భౌతి సీరియస్గా విజయం సాధించడంతో మళ్లీ పలాస నియోజకవర్గం ప్రగతబాట పెట్టిందని చెప్పవచ్చు ఈ నేపథ్యంలో అప్పటి తాళపత్ర రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన అంశంలో మళ్లీ కదలిక వచ్చింది ఈ దశ ఎమ్మెల్యే శిరీష ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులకు ఇతర విషయాలను కేంద్ర మంత్రులకు వివరిస్తూ ఢిల్లీలో పర్యటించారు.

## బెంగళూరులో ఫుల్ టైమ్, తాడేపల్లి ప్యాలెస్‌లో పార్ట్ టైమ్ ఉండే జగన్‌కు రాష్ట్రం గురించి ఏమి తెలుసు?

మొదటిపేజీ తరువాయి

అంతకన్నా తక్కువ ఇచ్చి రైతులను రోడ్డున పడవేయ్యాలన్నది వైసీపీ కుట్ర? ప్రత్తికి రూ. 7,121 ఎంఎస్ పీ ఉంటే మార్కెట్ లో రూ. 8 వేల వరకు ఉంది, శెనగ రూ.5,650 ఎంఎస్పీ ధర ఉంటే మార్కెట్ లో 5,661 నుంచి 6,249 పలుకుతోంది. అంటే వీటిని ఎంఎస్ పీకి కొని రైతులకు అన్యాయం చేయమంటావా జగన్..మార్కెట్ లో ధరలు పడిపోతే మేము నీలా పబ్జీ ఆడుతూ కూర్చో లేదు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని రైతులను ఆదుకుంటున్నాం. కందులు రూ.6,500 కు ధర పడిపోతే రూ.7,550 చొప్పున 55 వేలకు పైగా మెట్రిక్ టన్నులు, మినుములు రూ.6వేల 300 లు మార్కెట్ ధర ఉండగా రూ.7,400 ధర చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు, పెసలు 7,800 మార్కెట్ లో ధర ఉంటే 8,682 చొప్పున 5,476 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. ఇవేమీ మీ కంటికి కనిపించడంలేదా?ఇంకా కొనడానికి సిద్ధంగా ఉన్నాం. టమాటాకు కనీస మద్దతు ధర లేకపోయినప్పటికీ రైతులను ఆదుకోవడం కోసం ధర తగ్గినప్పుడల్లా రైతు బజార్లు ద్వారా విక్రయించి రైతులకు అండగా నిలబడుతున్నాం. పత్తిని సీసీఐ ద్వారా 14 వందల కోట్ల రూపాయిల విలువైన పంటను కొనుగోలు చేశాం. పొగా కు బోర్డు ద్వారా పొగాకు ధరలను ఎప్పటికప్పుడు పరిశీలించి పొగాకు రైతులు నష్టపో కుండా చర్యలు తీసుకుంటున్నాం. బోర్డు వారితో సంప్రదింపులు జరిపి 20 కి.మీ మేరా రవాణా ఖర్చులు కూడా భరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. రైతులు సంతోషంగా ఉండడం ఇష్టం లేకే బెంగ ళూరు ప్యాలెస్‌లో కూర్చొని అసత్య ప్రచారా లు చేస్తున్నారు. 3 వేల కోట్లు ధర స్థిరీకరణ నిధి పెడ్తానని వైసీపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి గత ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.1525 కోట్లు మాత్రమే. కూటమి ప్రభు త్వం ఈ పదినెలల కాలంలో రూ.6వేల కోట్ల రూపాయల మేర ధరల స్థిరీకరణ కింద ఖర్చు చేయడం జరిగింది. ఇప్పటికీ, ఎప్పటి కీ రైతు ద్రోహిగా జగన్ నిలిచిపో తారని "మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

## రాజధాని పేరుతో చంద్రబాబు భారీ దోపిడీ

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:

అమరావతి రాజధాని పేరుతో చంద్రబాబు భారీ దోపిడీకి తెర తీశారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండి పడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఒకవైపు సెల్ఫ్ సస్టైన్ అని చెబుతూనే, మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రూ.52 వేల కోట్ల అప్పులు తెచ్చి, చంద్రబాబు రాష్ట్ర ప్రజల స్థితిగతులను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వాస్తవాలను చెబుతుంటే అమరావతికి వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకమనే బురద మాపై చల్లుతున్నారని అన్నారు. సీఎంగా అయిదేళ్ళలో రాజధానిని తాత్కాలిక భవనాలకే పరిమితం చేసిన చంద్రబాబు ఇప్పుడు అంచనాలు పెంచి, భారీ అవినీతితో జేబులు నింపుకునే కార్యక్రమానికి తెగబడ్డారని ధ్వజమెత్తారు. రాజధానిని విధ్వంసం చేస్తున్నది చంద్రబాబునని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...అమరావతిలో నిన్న చాలా పెద్ద ఈవెంట్‌ను రాష్ట్రప్రభుత్వం నిర్వహించింది. దానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు రాష్ట్రంలోని కూటమి ప్రముఖులు హాజరయ్యారు. జనాన్ని సమీకరించి బహిరంగసభ నిర్వహించారు. ఆ వేదిక మీద నుంచి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లు అనేక అబద్దాలను మాట్లాడారు. ఆ సభ చూసిన తరువాత అమరావతి అనేది ఒక అంతులేని కథ, దానికి సశేషం ఉండదు అని భావన రాష్ట్ర ప్రజానీకానికి కలిగింది. మొదటి నుంచి రాజధానిని అడ్డం పెట్టుకుని ఎలా జేబులు నింపుకోవాలన్నదే చంద్రబాబు ఆలోచన. నిజంగా రాజధాని నిర్మించే చిత్తశుద్ది చంద్రబాబుకు లేదు. రాష్ట్ర విభజన తరువాత అనుభవం ఉందని చంద్రబాబుకు ప్రజలు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. రాజధాని లేని రాష్ట్రానికి గొప్ప రాజధానిని, కొత్త నగరాన్నే తీసుకువస్తానంటూ చంద్రబాబు ఊదరగొట్టారు. 2014-19 మధ్య ముఖ్య మంత్రిగా అమరావతి రాజధాని నిర్మాణంకు రూ.48 వేల కోట్ల రూపా యలతో పనులు చేపడుతున్నట్లు ప్రకటించి రూ.41 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. గతంలో అయిదేళ్ల చంద్రబాబు పాలనలో అమరావతి కోసం చేసిన ఖర్చు ఎంతా అని చూస్తే కేవలం రూ.5,587 కోట్లు మాత్రమే. అవికూడా తాత్కాలిక భవనాలే. గడిచిన తెలుగుదేశం ప్రభుత్వంలో అసెంబ్లీ, సచివాలయం, హైకోర్ట్ ఇలా అన్నింటినీ ఖర్చు చేసింది కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే. కృష్ణానది పక్కన మహానగరం నిర్మించాలంటే నిర్మాణ వ్యయం ఎంతవుతుందని అనుకుంటున్నారు. గతంలో నిర్మించిన ఆరు లక్షల చదరపు అడుగల తాత్కాలిక నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ.11 వేల రూపాయలు ఖర్చు చేశారు. - అమరావతిని విధ్వంసం చేస్తున్నది చంద్రబాబేరాష్ట్రం విడిపోయి, ఏళ్ళ తరబడి రాజధాని లేకుండా ఏపీ ఇబ్బందులు పడుతోంది. రాజధానిని నిర్మించుకోవాలి. మరోవైపు ఆర్థిక పరిస్థితి బాగోలేదు. హైదరాబాద్ వంటి నగరాన్ని కోల్పోయాం. పదేళ్ళ పాటు హైదరాబాద్‌లోని మౌలిక సదుపాయాలను వినియోగించుకునేందుకు విభజన చట్టం మనకు వీలు కల్పించింది. 2014-19 చంద్రబాబు ప్రభుత్వానికి రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ.2500 కోట్లు ఇచ్చింది. చంద్రబాబు సీఎంగా ఆ అయిదేళ్ళ పాటు ఏం చేశారు? రాజధానినే కాదు, అమరావతి నగరాన్నే నిర్మిస్తానని ప్రగల్భాలు పలికారు. విభజనతో గాయపడి, ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రం అత్యంత ఖరీదైన ఒక నగరాన్ని నిర్మించే స్థాయిలో ఉందా అని ఎంతో పాలనా అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ఎందుకు ఆలోచించలేదు? రైతుల నుంచి 33 వేల ఎకరాలను సేకరించే సమయంలో వారికి అద్భుతమైన ఫ్లాట్స్ ఇస్తామని, వారిని లక్షాధికారులను చేస్తామని చెప్పారు. ఇంకా నేటికీ 33 శాతం మంది రైతులకు ఫ్లాట్‌లను రిజిస్టర్ చేయలేదు. అమరావతికి పేరు పెట్టింది, అమరావతిని విధ్వంసం చేస్తున్నదీ చంద్రబాబే. ఏకంగా రూ.లక్ష కోట్లతో అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే ఆర్థిక వనరులు ఏపీకి ఉన్నాయా? లేకపోయినా నిర్మిస్తానని చంద్రబాబు ఎలా ప్రజలను మభ్యపెట్టారు? ఇవన్నీ ప్రశ్నించినందుకు వైయస్ఆర్‌సీపీ అమరావతికి వ్యతిరేకం అంటూ మాపైన బురదచల్లారు. ప్రపంచస్థాయి రాజధానిని నిర్మిస్తుంటే వైయస్ఆర్‌సీపీ అడ్డుకుంటోందని అడ్డగోలు ఆరోపణలు చేశారు.అది పూర్తిగా అవాస్తవం. అమరావతి విషయంలో ఇది సెల్ఫ్ సస్టైన్ మోడల్ అని చంద్రబాబు చెప్పుకున్నారు. రాజధానికి పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదని అబద్దాలు చెప్పారు. దీనిపై వాస్తవాలను మేం వెల్లడించాం. న్యాయస్థానంలో సమర్పించిన అఫిడవిట్‌లో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాజధానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులను సమకూర్చే స్థితిలో రాష్ట్రం లేదని ఆధారాలతో సహా అందించాం.- అప్పులు తెచ్చి... అంచనాలు పెంచి... దోపిడీచంద్రబాబు భయంకరమైన అప్పులు చేస్తూ, రాజధాని నిర్మాణం కోసం అని చెబుతున్నారు. ఇప్పటికే ఏకంగా రూ.52 వేల కోట్ల అప్పులు తీసుకువచ్చారు. గతంలో వైయస్ జగన్ ప్రభుత్వం అప్పులు చేస్తుంటే అది తప్పని, రాష్ట్రం శ్రీలంక అవుతుందని చంద్రబాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు అమరావతి నిర్మాణం పేరుతో ఏడీబీ బ్యాంక్ నుంచి రూ.15 వేల కోట్లు, కెఎఫ్‌డబ్ల్యు నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.26 వేల కోట్లు, సీఆర్‌డీఏ కమిట్ అయిన అప్పులు మరో రూ.21 వేల కోట్లు. ఇది ఎంత వరకు సమంజసం? ఈ రూ.52 వేల కోట్లు పారదర్శకంగా ఖర్చు చేస్తున్నారా? గతంలో రూ.48వేల కోట్ల టెండర్లను రూ.77 వేల కోట్లకు పెంచి మరీ పిలిచారు. ఎందుకు ఇంతగా అంచనాలు పెంచారు? గతంలో రూ. 2,271 కోట్లు శాసనసభ నిర్మాణంకు అంచనా వేస్తే, నేడు దానిని రూ.4,682 కోట్లు పెంచారు. అప్పటికీ, ఇప్పటికీ సిమెంట్, ఐరన్ రేట్లు తగ్గినా కూడా ఈ అంచనాలు ఎలా పెంచారు? అప్పులు తెచ్చి అమరావతి నిర్మాణం కాదు, దోపిడీకి పాల్పడుతున్నారు. కిలోమీటరు జాతీయ రహదారి నిర్మాణంకు రూ.20 కోట్లు ఖర్చు అవుతుంటే, అమరావతిలో మాత్రం ఏకంగా రూ.50 కోట్లు అంచనా వేశారు. ఇది దోపిడీ కాదా? ప్రజల ఆర్థిక స్థితిగతులను తాకట్టు పెడుతూ చంద్రబాబు చేస్తున్న చారిత్రాత్మక తప్పిదం ఇది.- ప్రధానిని గ్రాంట్ ఎందుకు అడగలేదు?కేంద్రంకు టీడీపీ మద్దతు అవసరం కాబట్టి ప్రధాని రెండోసారి అమరావతి పనుల శంకుస్థాపనకు వచ్చారు. పరస్పర అవసరాలతో ఉన్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య రుణాలు ఎందుకు? నేరుగా గ్రాంట్‌లు తెచ్చుకోవచ్చు. దానివల్ల ప్రజలపై కూడా భారం పడదు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతిని 53 వేల ఎకరాలను సేకరించి సర్వనాశనం చేసి, అన్నీ తాత్కాలిక నిర్మాణాలు చేశారు. ఇప్పుడు మరో 45 వేల ఎకరాలు కావాలని అంటున్నారు. ఇప్పటికే భూములిచ్చిన రైతులు లబోదిబో మంటున్నారు. ఇప్పుడు అక్కడ భూములను కొనేవారు లేదు. అటువంటి దౌర్భాగ్యమైన స్థితికి అమరావతిని నెట్టేశారు. గన్నవరంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర సహకారంతో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌గా అభివృద్ధి చేశాం. దానిని పక్కకుపెట్టి, అమరావతిలో మరో అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌ను తీసుకువస్తామని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త ఎయిర్‌పోర్ట్ పక్కనే చంద్రబాబు వియ్యంకుడు, టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ భూములు కొనుగోలు చేశారనే ప్రచారం కూడా జరుగుతోంది. - అమరావతి చట్టబద్ధతపై ప్రధానిని ఎందుకు అడగలేదు?చంద్రబాబు అమరావతి అనే భ్రమరావతి ఊహాచిత్రాన్ని చూపి ప్రజలను మోసం చేస్తున్నారు. గత అయిదేళ్ళలో చేయలేని రాజధానిని, మూడేళ్ళలో చేయగలనని ఎలా చెబుతున్నారు? అమరావతి ప్రాంతంలోని ప్రజలు దీనిని ఆలోచించాలి. గతంలో మట్టీ, నీరు తెచ్చి మా ముఖాన కొట్టారని గతంలో చంద్రబాబు ప్రధాని నరేంద్రమోదీపై విమర్శించారు. పవన్ కళ్యాణ్ ఏకంగా పాచిపోయిన లడ్డూలు ఏపీకి ఇచ్చారని దుయ్యబట్టారు. ఈరోజు వేదికపై అదే నాయకులు ప్రధాని నరేంద్రమోదీని పొగడ్తలతో ముంచెత్తారు. గతంలో అమరావతి ప్రాంతంలోనే చంద్రబాబును ప్రజలు ఓడించారు. అయినా ఆయన ఆత్మవిమర్శ చేసుకోలేదు. అమరావతికి చట్టబద్దత తీసుకువస్తామని చంద్రబాబు చెప్పారు. ఏపీకి వచ్చిన ప్రధానిని దీనిపైన ఎక్కడైనా అడిగారా? కనీసం గ్రాంట్ కూడా అడగలేదు. అమరావతిని అభివృద్ది చేసేందుకు వైయస్ఆర్‌సీపీ ప్రయత్నిస్తే కోర్ట్‌ల ద్వారా వాటిపై స్టేలు తీసుకువచ్చారు. అమరావతిలో నేడు ప్రారంభిస్తున్న పనులు పునాదుల నుంచి పైకి కూడా తీసుకురాగలరా అనే అనుమానాలు కలుగుతున్నాయి. నిర్మాణ వ్యయం మూడురెట్లు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రాబోయే నాలుగేళ్ళలో అమరావతిని చంద్రబాబు పూర్తి చేయలేరు. అమరావతి కోసం చేస్తున్న అప్పుల్లోంచి కమీషన్లు కాజేసే కార్యక్రమం చేస్తున్నారు. విభజన హామీల గురించి కూడా ప్రధానిని అడగలేదు. పోలవరం ఎత్తు గురించి మాట్లాడలేదు

## అమరావతి సభ విజయవంతమైనందుకు ప్రజలు సంతోషించారు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అమరావతి పునః ప్రారంభ సభ చాలా గొప్పగా విజయవంతం అయ్యిందని అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారని సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ ల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బందరు రోడ్డులో గల మంత్రి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది తెలుగువారు మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉందని మంత్రి తెలిపారు. అమరావతిని భవిష్యత్తులో ఏఐ, ఐటీ, క్వంటం కంప్యూటింగ్ లకు కేంద్రంగా వర్ధిల్లే ముఖ్యమంత్రి చేస్తారన్నారు. రూ. 58,000 కోట్ల అభివృద్ధి పనులకు నిన్న ప్రధాన మంత్రి వేదిక నుంచి ప్రారంభించారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమ అనుభవంతో గాడిలో పెట్టగలరని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని ప్రజలను నానా రకాలు గా ఇబ్బంది పెట్టి, అమరావతి ప్రజలను భయపెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను చూసి స్ఫూర్తి పొందానని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ అనటం ముఖ్యమంత్రి గొప్ప పనితనానికి నిదర్శనమన్నారు. దేశాన్ని గాడిలో పెట్టిన ఏకైక ప్రధాని మోదీ అని అన్నారు. పహల్గామ్ ఉగ్రమూకల దాడి విషయంలో ముఖ్యమంత్రి ప్రధాన మంత్రికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అమరావతిని భ్రమరావతి అని గత పాలకులు విమర్శలు చేశారన్నారు. అమరావతి పునః ప్రారంభానికి ఆహ్వానించినా గత పాలకులు రాలేదన్నారు. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించాలన్నారు.

అమరావతి పునః. ప్రారంభ పనులు చాలా గొప్పగా మొదలయ్యాయన్నారు. అమరావతి పై విషం చిమ్మిన గత పాలకులు, స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలన్నారు. అలా చేస్తే తెలుగు ప్రజలు క్షమించక పోయినా దేవుడు అయినా వారిని క్షమిస్తాడేమోనన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తితోపాటు, పోలవరం బనకచర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టు కూడా సాధ్యమేనని ముఖ్యమంత్రి నిరూపించారన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తారన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి కల్పించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అమరావతి పునః ప్రారంభ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలాదిమంది ప్రజలు గ్రామాల్లో ఉండిపోయారన్నారు. సభలో మోడీ చంద్రబాబు పనితీరుపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర అబివృద్ధి పై ఆయనకు ఉన్న కమిట్ మెంట్ ను తెలియజేస్తుందన్నారు. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి కీర్తించారన్నారు. అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలిసుల విచారణలో బయటపడుతుందన్నారు. ఇప్పటి వరకు అమరావతి రాజధాని పై ఉన్న అనుమానాలు పటాపంచలు అయిపోయాయని దీన్ని రాష్ట్ర ప్రజలతోపాటు అందరూ గుర్తించారన్నారు. అమరావతి అంటే గత ప్రభుత్వానికి కడుపు మంట అని ఎద్దేవ చేశారు. అమరావతికి చట్ట బద్దత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలి - డా. కందుల నాగరాజు



ప్రజా భూమి విశాఖపట్నం

విశాఖపట్నం నగరంలోని 32వ వార్డులో బాల్య వివాహాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డా. కందుల నాగరాజు గారు మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలు పిల్లల ఆరోగ్యంపై, విద్యపై, భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పించడం అత్యవసరమని, బాల్య వివాహాల నిషేధ చట్టం %–% 2006 ప్రకారం బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, దానికి గరిష్ఠంగా రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,00,000 వరకు జరిమానా విధించవచ్చని పేర్కొన్నారు.ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా గమనించినట్లయితే వెంటనే 112 లేదా చైల్డ్ లైన్ 1098 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని స్పష్టం చేశారు. హాట్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటుతో పాటు, గ్రామస్థాయినుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో చర్యలు తీసుకుంటే బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కే , ఏ డబ్ల్యు డబ్ల్యు ఆశ కార్యకర్తలు, వాసవి మహిళా మండలి సభ్యురాలు టి. శర్మిల, అంగన్‌వాడీ టీచర్లు ఆర్.టి.ఎల్ మంగరాజు, టి. పార్వతి, పి. గౌతమి, ఎం. బిందు, డబ్ల్యూ డబ్ల్యూ పిఎస్ సభ్యులు, ఏ.సరోజ, ఎస్.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక “విశ్వదాత” అవార్డుకు గంట్ల ఎంపిక

### ఎలకుర్రులో ఈ నెల 8న ప్రధానం



ప్రజా భూమి విశాఖపట్నం

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మహాత్మాగాంధీకి అత్యంత ప్రీతి పాత్రులు,అమృతాంజనం, ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు దేశోద్ధారక, విశ్వదాత బిరుదాంకితులు కి శే. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు పేరిట అయన జన్మస్థలం కృష్ణా జిల్లా పామర్రు మండలం ఎలకుర్రులోని”విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ “ప్రతి ఏటా ప్రధానం చేసే “విశ్వదాత “ అవార్డుని ఈ ఏడాది జర్నలిజం, సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలందించిన విశాఖకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు.ఎంపికయ్యారు.ఇందుకు సంబందించిన వివరాలు శనివారం వారి కుటుంబ సభ్యులు తెలియచేసారు అన్ని రంగాల్లో కి శే. కాశీనాధునినాగేశ్వరరావు పంతులుగారికి ప్రవేశం ఉన్నందునే విద్య, వైద్య, కళా, జర్నలిజం రంగాలలో విశిష్ట సేవలు అందచెసిన ప్రముఖులను విశ్వదాత బిరుదుతో ప్రతియేటా బహుకరించే విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ ప్రకృతి అలారారే అయన స్వగ్రామం పదహారణాల పల్లెటూరు ఎలకుర్రులో ఈ నెల 8వ తేదీ సాయంత్రం జరిగే ప్రధానోత్సవ కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబుకు ఈ పురస్కారాన్ని అతిధులు చేతులు మీదుగా అందచేయటం జరుగుతుందని ఫౌండేషన్ కార్యదర్శి, నాగేశ్వర రావు పంతులు గారి మనుమడు కాశీనాధుని నాగేశ్వరరావు శనివారం తెలిపారు.ఇటువంటి అవార్డు తనకు దక్కడము పట్ల గంట్ల శ్రీను బాబు సంతోషం వ్యక్తము చేసారు. ప్రముఖ కాశీ నాధుని నాగేశ్వర రావు పంతులు అవార్డు రావడం చాలా పూర్వ జన్మ సుకృముగా భావిస్తున్నట్లు శ్రీనుబాబుపేర్కొన్నారు.. ప్రతి స్టాత్మక అవార్డు కు ఎంపిక కావడం పట్ల సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాలు హర్షం వ్యక్తం చేసారు..

## సాయి సంజీవిని జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



ప్రజా భూమి విశాఖపట్నం

యువత వ్యాయం పట్ల శ్రద్ధ చూపడం వలన శరీరధారుధ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పొందుతారని సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు తెలిపారు .దక్షిణ నియోజకవర్గం లో డాబా గార్డెన్స్ వద్ద శారదా వీధిలో ఏర్పాటైన సాయి సంజీవిని జిమ్ ను సౌత్ ఎమ్మెల్యే ( వంశీకృష్ణశ్రీనివా( స్ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాయామం అలవాటు చేసుకుని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. రోజులో కనీసం కొంత.సమయంవ్యాయామానికి కేటాయించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు, టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు, నిర్వాహకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం 33 వార్డ్ జనసేన పార్టీ నేత వేగి వెంకట అప్పారావు గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానికకార్పొరేటర్, జనసేన ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంత లక్ష్మి జి కె తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ , కూటమి నేతలు పాల్గొన్నారు.

## దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అతి కిరాతకంగా భార్యాభర్తల హత్య కేసులో పురోగతి.



ప్రజా భూమి విశాఖపట్నం

దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అతి కిరాతకంగా భార్యాభర్తల హత్య కేసులో నిందితుడు ప్రసన్నకుమార్ మిశ్రా ఎటువంటి ఆధారాలకు చిక్కకుండా హత్య చేసి తప్పించుకున్నాడు, పోలీసులు అతికష్టం మీద నిందితుడు మిశ్రాను చాక చక్యంగా పట్టుకున్నారు.సెల్ ఫోన్ ఆధారంగా పోలీసులు నిందితుడు ప్రసన్నకుమార్ మిశ్రను ఒరిస్సాలో అరెస్టు చేసినట్టు సమాచారం?ఆర్థిక లావాదేవీలతో పాటు, యోగేంద్ర బాబు, లక్ష్మీలతో సన్నిహితంగా ఉండే ప్రసన్నకుమార్ మిశ్రా భార్యాభర్తలను అతి కిరాతకంగా హత్య చేశాడు.యోగేంద్ర బాబు లక్ష్మీ వద్ద తీసుకున్న లావాదేవీలు చెల్లించకపోవడంతో, పదేపదే యోగేంద్ర బాబు డబ్బులు అడగడంతో, యోగేంద్ర బాబు లక్ష్మిని మట్టు పెడితే ఆ సమస్య తీరుపోతుంది అని భావించి, నిందితుడు ప్రసన్నకుమార్ మిశ్రా భార్యాభర్తలను అతికిరాతంగా హత్య చేసి బంగారం కూడా చోరీ చేసి పరారయ్యాడు. మొదట లక్ష్మిని కిరాతకంగా హత్య చేసి, అడ్డుకున్న యోగేంద్ర బాబు పై కూడా దారుణంగా కత్తితో హత్య చేసి పరారయ్యాడు.

## కూటమి పాలనలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల 20 వేల ఐదువందల పెన్షన్లు కట్

ప్రజా భూమి ప్రతినిధి మండపేట

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది లోపే వృద్ధాప్యపు పెన్షనర్ల జాబితా నుంచి ప్రతీ నెలా పెన్షన్లను తగ్గించి వేస్తున్నారనీ సర్ కూర్మా వెంకట రెడ్డి నాయుడు సామాజిక అభివృద్ధి విషయాల అధ్యయన సంస్థ ఫౌండర్, న్యాయవాది టివి గోవిందరావు శనివారం తెలిపారు. ఓవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరింత ఎక్కువ మందికి పెన్షన్ ఇస్తున్నామని అంటోంది. కానీ మరో వైపు ప్రభుత్వ లెక్కలు చూస్తే, పెన్షనర్ల సంఖ్య భారీగా తగ్గిపోయినట్లు స్పష్టంగా తెలుస్తోందనీ ఆయన చెప్పారు అధికారిక లెక్కలే ఈ విషయాల్ని బయటపెడుతున్నాయని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ప్రతీ నెలా 1వ తేదీ వస్తే పెన్షనర్లకు పండగే పండగ. ప్రభుత్వం తమను ఆదుకునేందుకు డబ్బు ఇస్తుందని పెన్షనర్లు ఎదురుచూస్తూ ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కూడా పెన్షనర్లకు ప్రతీ నెలా మిస్సవకుండా పెన్షన్ ఇస్తోంది. అందువల్ల ప్రతీ నెలా ముసలి వారు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, గీతకార్మికులు, చేనేత కార్మికులు, డప్పు కళాకారులు, ట్రాన్స్‌జెండర్లు, సంప్రదాయ చర్మకారులు ఇలా ఎందరో పెన్షన్ పొందుతున్నారు. కానీ షాకింగ్ విషయం ఏంటంటే కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ దారుల జాబితా నుంచి 3,20,560 మంది పేర్లను తొలగించిందనీ గోవిందరావు వివరించారు.

నిజానికి కూటమి ప్రభుత్వం పెన్షన్ దారుల సంఖ్యను పెంచామనీ, కొత్తగా వితంతువులకు కూడా పెన్షన్ ఇస్తున్నామని చెబుతోందనీ అయితే అది నిజమేనన్నారు. మే నెల నుంచి కొత్తగా 89వేల మందికి పెన్షన్ ఇస్తున్నారు. కానీ లబ్దిదారుల జాబితా నుంచి తొలగిస్తున్న పేర్లు అంతకంటే ఎక్కువ ఉన్నాయనీ తెలిపారు. ఎలా అంటే వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఏపీ సీఎం పదవి నుంచి దిగిపోయే నాటికి ఏపీలో ఉన్న పెన్షన్ దారుల సంఖ్య 66,34,372 అని స్వయంగా జగనే చెప్పారన్నారు.అది అధికారిక లెక్క అని ఆయన చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మే నెలకి ఇస్తున్న మొత్తం పెన్షన్ దారుల సంఖ్య 63,13,812. అంటే.. కూటమి ప్రభుత్వం వచ్చాక, ఇప్పటివరకూ తొలగించిన పెన్షనర్ల సంఖ్య 3,20,560 వరకూ ఉందని న్యాయవాది టీవీ గోవిందరావు స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 మెయిన్స్ తొలిరోజు పరీక్ష

**- 1,801 మంది అభ్యర్థులకుగాను 1,161 మంది హాజరు**

**- పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కాగా తొలిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, జిల్లాలో మొత్తం 1,801 మంది అభ్యర్థులకుగాను 1,161 మంది (64.46 శాతం) మంది హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. రాత పరీక్ష (ట్యాబ్ ఆధారిత, డిస్క్రిప్టివ్) ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగుతుంది. విజయవాడలో ఆరు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ శనివారం ఉదయం బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఫర్నిచర్, లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంప్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలన్నారు. భద్రత పరంగా కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

## నీట్-2025 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి**

**- 28 పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక అధికారులు- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

నీట్–2025 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. అధికారులు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.వైద్య కళాశాలల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్–2025పై విజయవాడలోని రైతు శిక్షణ కేంద్రంలో శనివారం సెంటర్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ లక్ష్మీశ సూచ నలు చేశారు. జిల్లాలో 13,625 మంది అభ్యర్థులకు 28 కేంద్రాల్లో ఏర్పాట్లు చేయడం జరిగిందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరీక్ష జరుగుతుందన్నారు. అర్హత కలిగిన పీడబ్ల్యూడీ అభ్యర్థులకు సాయంత్రం ఆరు గంటల వరకు అవకాశముంటుందన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి అంశంపైనా పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకొని, చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా విధులు నిర్వర్తించాలన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి అధికారులు అడిగిన వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. సిటీ కోఆర్డినేటర్, సెంటర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సెంటర్ సూపరింటెండెంట్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్లు.. ఇలా ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి ప్రతిష్టాత్మక పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు, అభ్యర్థుల తనిఖీ ప్రక్రియ, బయోమెట్రిక్ హాజరు, కంట్రోల్ రూమ్ విధులు, సీటింగ్ అరేంజ్‌మెంట్, వీడియోగ్రఫీ, సీల్డ్ కవర్స్, నివేదికలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్వహణ తదితరాలపై శిక్షణ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షణ అధికారులు ఆదిశేషశర్మ, వెంకటేశ్వరరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య పాల్గొన్నారు.

## కలసికట్టుగా పనిచేద్దాం.. గంగజాతరను వైభవంగా నిర్వహిద్దాం..!

### మే 5లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి :కమిషనర్ ఎన్.మౌర్య..



ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని, మే 5 లోపు అన్ని ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల ఆరు నుండి 14 వరకు నిర్వహించనున్న గంగజాతర ఏర్పాట్లపై టిటిడి, నగరపాలక సంస్థ, తుడా, పోలీసు, ఫైర్, హెల్త్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జాతర సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టిటిడి అధికారులు ఆలయ పరిసరాల్లో పందిళ్ళు, పుష్పాలంకరణ, అమ్మవారికి ప్రతి రోజు పుష్పాలంకరణలు చేయాలని అన్నారు. జాతర విశిష్టతను తెలిపే సాంస్కృతిక కళాబృంధాలు ఎక్కువ మంది ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు, విఐపి లు ఎలా వెళ్ళాలి అనే విధంగా ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బారికేడ్లను ఆర్‌అండ్‌బి అధికారులు పరిశీలించాలని అన్నారు. ఆలయ ప్రాంగణం అంతా వెలుగులు ఉండేలా విద్యుత్ సరసరా చేయాలని, జనరేటర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నీటి సరఫరా, పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని ఇంజినీరింగ్, హెల్త్ అధికారులను ఆదేశించారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునే మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇందిరా మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని తుడా అధికారులను ఆదేశించారు. భక్తుల కొరకు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అందరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.

## పరిశ్రమల స్థాపనల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించుటకు అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ స్పష్టం



ప్రజాభూమి,తిరుపతి

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2025 నుండి 240 పరిశ్రమలకు గాను 212 అనుమతులు ఇచ్చామని మరో 28 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 31 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 1.51 కోట్లు అందించడానికి ఆమోదం తెలిపామని అన్నారు. పెట్టుబడి సబ్సిడీ 3, విద్యుత్ సబ్సిడీ 14, వడ్డీ రాయితీ 14 యూనిట్లకు ఆమోదం తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి నందు ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కే పి సుధాకర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, జోనల్ మేనేజర్ తిరుపతి స్పెషల్ ప్రాజెక్ట్ జోన్ యల్. శివకుమార్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, సంఘీక సంక్షేమ శాఖా అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఆర్.టి.ఓ మురళి మోహన్, తదితర అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద ధామంలో జరుగుతున్న అలభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!



ప్రజాభూమి, చంద్రగిరి:

గోవింద ధామంలోజరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం సాయంత్రంఎమ్మెల్యే పులివర్తినాని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, కమిటీ సభ్యులకు, కాంట్రాక్టర్ కు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.కొత్తగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌కు మోటార్‌ను అమర్చిన తర్వాత, ఎమ్మెల్యే స్వయంగా బటన్ నొక్కి ప్రారంభించారు.అనంతరం గంగాదేవికి నమస్కరించి, పనులు నిరంతరంగా, ఎటువంటి ఆటంకం లేకుండా సాగాలని ఆకాంక్షించారు.శరవేగంగా జరుగుతున్న పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే , వాటి నాణ్యతను పరిశీలించి ప్రశంసించారు.ముందుండి కృషి చేస్తున్న కార్యకర్తలు, కాంట్రాక్టర్‌కు పలు విలువైన సలహాలు, సూచనలు అందించారు.

## ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఫణి చౌదరి



ప్రజా భూమి ప్రతినిధి ఆలమూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆలమూరు మండలం ఆంధ్రప్రభ రిపోర్టర్ ఎల్ ఫణి కుమార్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామచంద్రపురంలో జరిగిన జిల్లా యూనియన్ సమావేశంలో ఐజేయు జాతీయ కార్యదర్శి సోమసుందరం సమక్షంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీడబ్ల్యూజే అధ్యక్షుడు స్వాతి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఫణి కుమార్ చౌదరి వాడి వేడి చర్చల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా హుస్సేన్ వ్యవహరించారు. ఎన్నికల కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రామచంద్రపురం వైకాపా కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. ఫణి కుమార్ ఎన్నిక పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసు, కొత్తపేట నియోజకవర్గం రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, కోనసీమ జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్, వట్టికూటి సతీష్, వైట్ల శేషుబాబు, ఈదల చినబాబు, చంద్రు శ్రీను, రాయుడు సుధాకర్, ఈదల వీర్రాజు చౌదరి, మండల టిడిపి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, మండల వైకాపా అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు, నామాల శ్రీనివాసు, నక్కింటి బుజ్జి, ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఫణి కుమార్ ను అభినందించి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని శుభాకాంక్షలు తెలిపారు.

## భీమవరం విశిష్ట సేవాతత్పరులకు ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలు

భీమవరం ప్రజా భూమి



పద్మశీ ఎన్టీఆర్ జయంతి వజ్రోత్సవాల్లో శనివారం విజయవాడ ఐలాపురం భవన్లో పిలాంద్ర ఫిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశిష్ట సేవాతత్పరులకు ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలను అందించారు. వీరిలో భీమవరంకు చెందిన మాజీ కౌన్సిలర్ వాసర్ల ముత్యలరావు, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి లకు ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలను అందించి సత్కరించారు. శాసన మండలి సభ్యులు బుద్ద ప్రసాద్, దుబాయ్ తెలుగు మహాసభల నిర్వాహకులు సిహెచ్ రాజశేఖర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హారిక, రచయిత కత్తిమండ పద్మకర్, నిర్వాహకులు అద్దంకి రాజా లు చేతుల మీదుగా పురస్కారాలను అందుకున్నామని వారు తెలిపారు.

## వేసవిలో పిల్లలకు ప్రత్యేకం శిక్షణ తరగతులు

### గ్రేస్ మందిర్ లో మెగా బైబిల్ శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ లో 5 దినములు సుమారు 250 మంది చిన్న పిల్లలకు బైబిల్ శిక్షణ తరగతులు మరియు మానసిక ఉల్లాసన్ని కలిగించే క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి. ఎజ్రాశాస్త్రి మరియు నిర్మల శాస్త్రి మాట్లాడుతూ బాలూరు నడవవలసిన మంచి మార్గం ను వారికి మనం బాల్యం లోనే బోధిస్తే వాళ్ళు పెద్దవాళ్ళు అయినా తర్వాత దాని నుండి తొలగిపోరు అని వారన్నారు. పిల్లలకు తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, పరిశుభ్రంగా ఉండటం, నాయకత్వపు లక్షణాలను నేర్పించడం, ముఖ్యంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బైబిల్ లోని ప్రసిద్ధమైన వాక్యములను పిల్లలకు బోధించడం జరిగింది. పిల్లలు అభ్యసించిన బైబిల్ పాఠ్యాంశాలన్నిటిమీద పరీక్షలు నిర్వహించారని, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ ఐదు దినములు పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించారని వీటిలో గెలుపొందిన వారికి కూడా బహుమతులను అందించారని, చిల్డ్రన్ బైబిల్ తరగతులకు ప్రతి దినం హాజరైన ప్రతి విద్యార్థికి కామన్ బహుమతి మరియు సర్టిఫికెట్ కూడా అందించడం జరిగిందని చెప్పారు. ప్రతి దినం పిల్లలకు ఉదయం అల్పాహారం దగ్గర నుండి సాయంత్రం శీతల పానీయం వరకు సంఘస్తులలోనే కొందరు సంతోషంతో ఆహార ఏర్పాట్లను జరిగించారని, మరి కొంతమంది పిల్లలకు పరిచర్య చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కె. టోనీ, ఏం. తిరుపతిరావు, కృపజ్యోతి, వి. స్పందన, నళిని, స్వరూప, మనీషా, భవాని, సంగస్తులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛకు ప్రతీకగా జర్నలిస్టులు

### భీమవరం జర్నలిస్ట్ శ్రీనివాస రాజుకు సత్కారం

భీమవరం ప్రజా భూమి



ఎన్ని అవరోధాలు, ఇబ్బందులు ఎదురైనాకానీ పత్రికా స్వేచ్ఛకు ప్రతీకగా జర్నలిస్టులు నిలుస్తున్నారని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ అన్నారు. భీమవరం మెంటేవారి తోటలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం జర్నలిస్ట్ పత్సమట్ల శ్రీనివాస రాజును సత్కరించారు. వారు మాట్లాడుతూ కచ్చితమైన సమాచారాన్ని నిర్భయంగా అధించడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్థంభాలలో పత్రిక స్వేచ్ఛ ఒకటి అని అన్నారు. అనంతరం సభ్యులు మద్దాల సాయిబాబు, ఈమని పవన్ శర్మ, జ్యోతి, ఆరుద్ర, తిరుమల, రాజేష్, పండు, రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ఉపాధి శ్రామికుల పాత్ర కేలకం

### ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



.గ్రామాల అభివృద్ధిలో ఉపాధి శ్రామికుల పాత్ర ఎంతో కీలకం అని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు. పెదవేగి మండలం విజయరాయి వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులకు హాజరైన శ్రామికులతో శనివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే మమేకం అయ్యారు. నిండు వేసవిలో సైతం శ్రామికులు ఎంతో శ్రద్ధతో ఉపాధి పనులు చేయటం గమనించిన దెందులూరు ఎమ్మెల్యే వారి శ్రమను అభినందిస్తూ కాసేపు వారితో ముచ్చటించారు. గ్రామాల్లో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తున్న వాటిలో ఉపాధి శ్రామికుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అభినందించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి 50 మంది శ్రామికులకు ఒక మేట్ ను నియమించి, శ్రామికులకు పనుల కేటాయింపు, చెల్లింపుల అంశంలో మరింత సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవటం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఉపాధి శ్రామికుల కోసం ప్రత్యేకంగా శీతల పానీయాలు తెప్పించి స్వయంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రామికులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయాలి.

### - జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు.

భీమవరం ప్రజాభూమి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం శనివారంజిల్లా కలెక్టరేట్ పి.జి. ఆర్.ఎస్ సమావేశ మందిరంలజిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఎక్కడ ఉన్నా నిస్వార్ధ సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వరదలు, తుఫాన్లు వంటి విపత్కర సమయాలలో వారు అందించే సేవలు మరువరానివన్నారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలు గురించి రెడ్ క్రాస్ సిబ్బందిని అభినందించారు. జిల్లాలో రెడ్ క్రాస్, జిల్లా అధికారులు అందిస్తున్న సేవలకు గుర్తుగా వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లా గోల్డ్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా, ఐ బ్యాంక్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు త్వరలో ఏర్పడే నూతన కమిటీ ఆధ్వర్యంలో జరగాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు సూచించారు. నూతన కమిటీ ఎంపిక ప్రక్రియను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని డిఆర్ఓ ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో రెడ్ క్రాస్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ చైర్మన్ మంతెన శివరామభద్రిరాజు, రెడ్ క్రాస్ జీవిత కాలసభ్యులు, ు పాల్గొన్నారు.





## సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి..

**విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పనులు..**

**రూ.5.73 కోట్లతో చేపట్టిన 52 సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి





జిల్లాలో రూ. 5.73 కోట్లతో చేపట్టిన సోషల్ వెల్ఫేల్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో హాస్టల్స్ అభివృద్ధి పనుల పురోగతిపై సోషల్ వెల్ఫేర్ అధికారులు, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్స్ లో విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని హాస్టల్స్ లో రన్నింగ్ వాటర్, టాయిలెట్లు, బాత్ రూమ్స్ లకు తలుపులతో మరమ్మతు పనులు పూర్తిచేయాలన్నారు. వేసవి సెలవులు అనంతరం హాస్టల్స్ తెరిచేనాటికి పురోగతిలో ఉన్న పనులన్నీ పూర్తిచేయాలన్నారు. సంబంధిత పనులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని, సంబంధిత సంక్షేమ హాస్టల్స్ అధికారులు పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. శిథిలావస్థలోవున్నట్లు గుర్తించిన 8 సంక్షేమ హాస్టల్స్ విషయంలో భవనాలు తొలగించడం, నూతన హాస్టల్స్ నిర్మాణానికి ప్రతిపాధనలు సిద్ధంచేసి సమర్పించాలన్నారు. ఇంకా హాస్టల్స్ లో చేపట్టవలసిన అత్యవసర పనులను గుర్తించి అంచనాలతో జాబితాను సమర్పిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ఇన్ చార్జి జాయింట్ డైరెక్టర్ ఎం. ముక్కంటి, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికుల గురించి సమన్వయ సమావేశం.

భీమవరం ప్రజాభూమి



"అసంఘటిత రంగ కార్మికుల హక్కుల పరిరక్షణకు అధికారులు ప్రయత్నం చేయాలని, ప్రతి ఒక్క అసంఘటిత కార్మికుడిని ఇ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయించడం ద్వారా ఇన్సూరెన్స్ అందేలా చర్యలు తీసుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులకు న్యాయ సేవలు అందజేయడానికి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ 2015లో పథకాన్ని రూపొందించారని, ఆ పథకం ద్వారా అసంఘటిత రంగ కార్మికులను గుర్తించి వారికి మండల న్యాయ సేవా సంస్థ ద్వారా న్యాయ సేవలు అందజేస్తామని" భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి మరియు సంస్థ చైర్మన్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్. బి.లక్ష్మి నారాయణ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మే నెల 1నుండి 7వరకూ అసంఘటిత రంగ కార్మికులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక 3వ అదనపు జిల్లా కోర్టు లో మునిసిపల్, లేబర్, మండల పరిషత్, ఆరోగ్య, విద్య మరియు పోలీసు శాఖల అధికారులతో గౌరవ న్యాయమూర్తి బి.లక్ష్మి నారాయణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్ బాబు మాట్లాడుతూ "భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురవుతున్నారని, బిల్డర్లకు ప్లాను మంజూరు చేసేటప్పుడే కార్మికులకు ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలు తీసుకునే విధంగా పర్యవేక్షించాలని" మునిసిపల్ కమీషనర్ కు సూచనలు చేసారు. ముందుగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ డాక్టర్ ఏ. లక్ష్మి మాట్లాడుతూ "జిల్లా వ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వారందరినీ గ్రామ సచివాలయాల ద్వారా ఇ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయించుటకు చర్యలు తీసుకున్నామని" అన్నారు. మునిసిపల్ కమీషనర్ కె.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ "అసంఘటిత కార్మికులకు పట్టణంలో ఒక షెల్టర్ ను ఏర్పాటు చేసి కార్మికులు అవసరమైన వారు ఆ షెల్టర్ వద్దకు వస్తే అక్కడే కార్మికులు లభ్యమయ్యేలా షెల్టర్ నిర్మించే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని" అన్నారు. అసంఘటిత కార్మికుల హక్కులు, వారికి కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించుటకు లేబర్ కమీషనర్ మరియు మునిసిపల్ కమీషనర్ లు ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తే మండల న్యాయ సేవా సంస్థ ద్వారా న్యాయమూర్తులు పాలుపంచుకుంటారని సంస్థ చైర్మన్ సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ జవ్వాది సత్యనారాయణ, టీపీవో సిహెచ్ పార్ధసారధి, ఎంఈఓ -1 ఎన్.శ్రీనివాసరావు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రామానుజుల వారి జన్మదిన వేడుకలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మండల కేంద్రం జీలుగుమిల్లి దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ రామానుజుల వారి తిరు నక్షత్ర జయంతి వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పల్లం రవికుమార్, నేలటూరి సత్యనారాయణ మాట్లాడుతూ వైష్ణవ సంప్రదాయాన్ని నిర్మించిన ఘాతుకులలో ఈయన ముఖ్యులు అని అన్నారు. దేవుడు ప్రపంచం వేరు కాదని, సమాజంలో అణగారిన వర్గాలకు గర్భగుడి దర్శనాలు చేయించిన ఘనత శ్రీశ్రీశ్రీ రామానుజులు వారికి దక్కుతుందన్నారు. రామానుజుల వారు మనందరికీ గురువుగా దక్కడం మన అదృష్టంగా భావించాలన్నారు. రామానుజుల వారి బోధనలు ఆనాడు సమాజంపై ఎంతో ప్రభావితం చేశాయన్నారు. దైవ దర్శనంలో కుల, మత వర్గ విభేదాలు లేకుండా ఒక విప్లవా త్మకమైన మార్పును రామానుజుల వారు తెచ్చారన్నారు. సమతా మూర్తి శ్రీ రామానుజుల వారి జీవితం మనందరికీ ఆదర్శం కావాలని కోరారు. ప్రత్యేక పూజలు అనంతరం అందరూ తిరునామాలు ధరించి జై శ్రీమన్నారాయణ, జై రామానుజ, జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ నగర సంకీర్తన చేస్తూ రామన్నపాలెం శ్రీ రా వ ా ల య ా ని ్న , అభయాంజనేయ స్వామి ఆ ల య ా ని ్న దర్శించుకున్నారు. ఈ చక్కటి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పల్లం రవికుమార్ (జంగారెడ్డిగూడెం), నేలటూరి సత్యనారాయణ (ద్వారకాతిరుమల), కోరం నరేష్(అచ్చన్నపాలెం-నల్లజర్ల మండలం) సంఘ సభ్యులంతా వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామివారి జయంతికి సహకరించిన గ్రామ పెద్దలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు పాముల వరప్రసాద్, జెట్టి రామకృష్ణ, గెద్దం జనార్ధన్, నేలటూరి సత్య మాస్టారు, ఉర్ల బాబి, శ్రీశైలం సురేష్, దాస్యం నవీన్, పోలుకొండ నరసింహారావు బ్రదర్స్, వీర్నాల భవాని, కళ్యాణి, నేలటూరి పద్మ, బట్టు లక్ష్మి, కోరం నాగలక్ష్మి పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి





జిల్లాలో ధరల నియంత్రణ కొరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జెసి పి. ధాత్రిరెడ్డి అధ్యక్షతన ధరల నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. హెూల్ సేల్ , రిటైల్ రంగంలో ధరలను విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులకు కూరగారయలు, నిత్యవసరాల ధరలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరపరాల శాఖ అధికారి వై. ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉద్యనవాన శాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి వి. మహేంద్రనాద్, జిల్లా డిప్యూటీ కంట్రోలర్ (లీగల్ మెట్రాలజీ) అధికారి బి.వి. హరిప్రసాద్, ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్, జిల్లా లోని రైతు బజారులోని ఎస్టేట్ అధికారులు, రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## స్పెషల్ డి ఎస్ సి ద్వారా గిరిజన యువత ఉద్యోగ అవకాశాలు కాపాడాలి.

### సిపిఐ కౌన్సిల్ సమావేశం మండల తీర్మానం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



స్పెషల్ డి ఎస్ సి ద్వారా ఉద్యోగ అవకాశాలను పరిరక్షించాలని బుట్టాయిగూడెం మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది. భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బుట్టాయిగూడెం మండల కౌన్సిల్ సమావేశం శనివారం స్థానిక ఇళ్ల స్థలాల వద్ద ఉయికే చంద్రం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో మెగా డీఎస్సీ ద్వారా గిరిజన నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో అవకాశం కల్పించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధిక ధరల నియం త్రించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చోడెం దుర్గ మాట్లాడుతూ గిరిజనులు సాగు చేస్తున్న 1/70 భూములకు పట్టాలు మంజూరు చేయాలని, గిరిజనుల గోడును కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో జరగబోయే మండల మహాసభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మడకం దుర్గారావు, గంగరాజు, తెల్లం మునేశ్వరరావు, వీరమ్మ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వట్లూరు గురుకుల పాఠశాలలో ముగిసిన శిక్షణా కార్యక్రమం

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ సంయుక్తంగా వట్లూరు గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ రెండవ దశ శిక్షణా కార్యక్రమం నేటితో ముగిసింది. ఏలూరు జిల్లాలోని వట్లూరులో, మే నెల ఒకటవ తారీఖు నుండి మూడవ తారీఖు వరకు మూడు రోజులు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంకు పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలలోని సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారు. శిక్షణా కార్యక్రమాలు బోధనను మరింత బలోపేతం చేస్తాయని వట్లూరు కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ నుండి నందన్ కుమార్ , ఐ. ప్రేమ లీలా కుమారి ,ఏలూరు జిల్లా డి.సి.ఓ.ఉమా కుమారి , కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ బీచ్ లో అంతర్జిల్లా రాష్ట బీచ్ కబడ్డీ పోటీలకు ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని సూర్యారావు పేట ఎన్టీఆర్ బీచ్ లో 12 వ అంతర్ జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంతం నానాజీ ఆహ్వానం మేరకు హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్విచ్చేసారు . ఈ కార్యక్రమంలో రాము,సాయి, మాదారపు వీరబాబు కాయల మణికంఠ, పాలెం బాబీ పాల్గొన్నారు.

## నరసాపురం పార్లమెంటులో మురళిరాజు పర్యటన

### పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



నరసాపురం పార్లమెంటు సమన్వయ కమిటీలో పార్ల మెంటు పరిశీలికునిగా మొట్ట మొదటసారిగా ముదునూరి మురళి కృష్ణంరాజు శనివారం పాల్గొన్నారు.ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి గ్రామస్థాయి నుండి నియోజవర్గ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మురళిరాజు పిలుపునిచ్చారు.ఏడు నియోజకవర్గాల్లో రానున్న సాధారణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని,అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డి సీఎం అవడం ఖాయమని,గ్రామస్థాయి నాయకులు నుండి నియోజకవర్గ నాయకులు వరకు కష్టపడి పనిచేసే నాయకులను,ప్రజల తరపున నిలబడి ప్రజల కష్టసుఖాలు నిలబడే నాయకులను పార్టీ గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించే విధంగా వైయస్ జగన్మోహన్రెడ్డి చర్యలు చేపడతారని మురళిరాజు అన్నారు.కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారిని పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి మొట్ట మొదటి తీసుకునే నిర్ణయం ఉంటుందని,కార్యకర్తలు సంక్షేమమే ధ్యేయగా పనిచేస్తారని మురళిరాజు అన్నారు.జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని, నిరుపేదలకు యువతకు, మహిళలకు, రైతన్నలకు కార్మికకులుకు అన్ని వర్గాల ప్రజలకి మేలు జరుగుతుందన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని,నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల మీద పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు,మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు,ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎల్ నరసింహ రాజు,పాలకొల్లు సమన్వయకర్త గుడాల గోపి,ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్,ఎంపీపీలు, జడ్పిటిసిలు,పార్లమెంట్ సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి సారవంతం అవుతుంది

- ఆరోగ్యకరమైన ఆహార పంటలు పండించవచ్చు.
- టిడిపి టౌన్ అధ్యక్షులు మూదీ నారాయణస్వామి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగంలో కేఏ పి 2025 అవగాహన కార్యక్రమం ఏలేశ్వరంలో శనివారం నిర్వహిం చారు. రైతులం దరూ ప్రకృతి వ్యవసాయ సాగు విధానాల ద్వారా , అలాగే పిఎండిఎస్ విత్తనాలు వేయడం ద్వారా, భూమి సారవంతంగా ఏర్పడి ఆరోగ్యకరమైన ఆహారాన్ని పంటలు పండించుకోవచ్చని రైతులకు మూది నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు శంకర్ బాబ్జి, కరోతి గాంధీ, వ్యవసాయ అధికారి బి. జ్యోతి మెప్మా తెల్ఫ్ ఆర్ పి ప్రమీల ఎంపీ ఈ ఓ దివ్య , మాస్టర్ ట్రైనర్ మజ్జి నాగేశ్వరరావు యూనిట్ ఇన్చార్జులు పి వెంకటలక్ష్మి. ఎం ఏసుబాబు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

### వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో

## ఏలేశ్వరం సిహెచ్‌సిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చైర్మన్ వాగు రాజేష్,ఆస్పత్రి సూపర్డెంట్ శైలజా శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాగు రాజేష్ మీడియాతో మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం ప్రారంభించడం చాలా సంతోషంగా ఆయన అన్నారు.ప్రతి సోమవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అంతే కాకుండా దాతల సహకారంతో షెడ్డు నిర్మించామని ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, ఏలేశ్వరం యువ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి చొరవతో ప్రభుత్వం నుండి వచ్చే నిధులు అభివృద్ధికి ఇంత కృషి చేస్తానని అన్నారు.అలాగే ఆసుపత్రి సూపర్డెంట్ సైలజ మాట్లాడుతూ వాగు రాజేష్ చైర్మన్ అయ్యాక ఆస్పత్రి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా ఆయన పనిచేస్తున్నారని ఆమె అన్నారు.అనంతరం రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో, వైద్యులు ఎన్ రఘుపతి,కే లావణ్య, టిడిపి నాయకులు బుగత శ్రీనివాసరావు,సామంతుల గోపి,రాతికింద సతీష్,మామిడి శ్రీను,అనంతారపు రాజు,సిరి ఫుడ్ కృష్ణ,దేవకి కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది పరిమళా కుమారి, చక్రవర్తి,గోడత రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమిటీ చైర్మన్ వాగు రాజేష్ పుట్టినరోజు వేడుక

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ పుట్టినరోజు వేడుకను ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శైలజ పుష్పగుచ్ఛం ఇచ్చి చైర్మన్ రాజేష్ కు శు భాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా సూపర్డెంట్ శైలజ మాట్లాడుతూ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజేష్ అయిన తర్వాత నిరంతరం ఆస్పత్రి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని ఆమె ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో వైద్యులు ఎన్ రఘుపతి, కే లావణ్య, టిడిపి నాయకులు బుగతా శ్రీనివాసరావు, సామంతుల గోపి,అనంతారపు రాజు, మామిడి శ్రీను,సిరి ఫుడ్ కృష్ణ, దేవకి హరికృష్ణ,వాగు బద్రి,వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,హెడ్ నర్స్ జి. పరిమళా కుమారి,సిబ్బంది చక్రవర్తి, గోదతా రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహార సామాగ్రి పంపిణీ

### నిరంతరాయంగా కాకినాడ మరియు పిఠాపురంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణంలోచేయూత సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు మరియు రోగుల సహాయకులకు భోజన పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని సంస్థ ప్రతినిధి డాక్టర్ యం. రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సుదూర ప్రాంతాల నుండి గర్భిణీ స్త్రీలు వైద్య చికిత్సలకు వచ్చి సకాలంలో ఆహారం అందక ఆకలితో అలమటించడం గమనించి గత 5 సంవత్సరాలుగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చేస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి కొనసాగింపుగా పిఠాపురంలో 45 రోజులు నుండి నిరంతరాయంగా భోజన పంపిణీ కార్యక్రమం కొనసాగించడం జరుగుతుందని, నిరుపేద గర్భిణులు పౌష్టికాహార లోపం వలన ప్రసవ సమయంలో రక్తహీనతతో ఇబ్బందులు గురికావడం జరగడం గమనించి చేయూత సంస్థ సభ్యుల సహకారంతో పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత,అభివృద్ధి కమిటీ చైర్మన్ బొజ్జా కుమార్, చేయూత పిఠాపురం అన్నదాన కమిటీ సభ్యులు కాకి రాంబాబు,పిఠాపురం ఇంచార్జి శ్రీమాన్, సంస్థ సభ్యులు గరగ రామ్ పిఠాపురం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తంటికొండ శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా అన్న సమారాధన

### 4000 మందికి అన్నదానం నిర్వహించిన బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ చెంచులక్ష్మి దంపతులు

ప్రజా భూమి, గోకవరం




గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వెండి కొండపై వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహా అన్నదాన సమారాధన కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ చెంచులక్ష్మి దంపతులు ఈ సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర మాట్లాడుతూ తంటికొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నామని ఈ వారం 4 వేల మందికి అన్నదానం నిర్వహించిన బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ చెంచులక్ష్మి దంపతులకు ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్వామివారి శేష వస్త్రం కప్పి వేద ఆశీర్వాదం అందించారు. ఈనెల 8వ తేదీ నుండి నిర్వహిస్తున్న స్వామి గారి కళ్యాణ మహోత్సవానికి భక్తులందరూ విచ్చేసి ఆ స్వామివారి కృపకు పాత్రులు అవుతారని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, నా ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డాది సత్యనారాయణ, చింతల నాగు, అడపా రాయుడు, తలారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంవేడుకలు నిర్వహించిన టిడిపి నేతలు

ప్రజా భూమి జగ్గంపేట



ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని ( వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే) నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయంలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వేడుకలు నిర్వహించుకున్నామని మీడియా సోదరులందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట, గండేపల్లి టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీడియా, సోషల్ మీడియా కి సేవలు అందిస్తున్న పాత్రికేయులు మండపాక అప్పన్న దొరను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. నిష్పక్షపాతంగా వార్తలు అందించే జర్నలిస్టులను గౌరవించడంతోపాటు పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.మీడియాను ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా పేర్కొంటారు. కచ్చితమైన సమాచారాన్ని నిర్భయంగా అందించడం దీని విధి. ఈ కారణంగానే ప్రభుత్వాలు, సంస్థలు, వివిధ వ్యక్తులు మీడియాపై ఆంక్షలు విధించి.. పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తున్నారు. పత్రికా సంస్థలు, విలేకరులపై భౌతికదాడులకు సైతం పాల్పడుతున్నారు. వీటన్నిటిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, గండేపల్లి క్లస్టర్ ఇంచార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ, మల్లిసాల సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి కాజా, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను పాల్గొన్నారు.

## వేసవి సెలవులకు టూర్లు వెళ్లే వారు పోలీస్ కి ముందుగా తెలపండి.కిర్లంపూడి ఎస్సై జి సతీష్

ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలంలో ప్రజలు వేసవి సెలవులు సందర్భంగా ఇంట్లో ఎవరూ లేకుండా ఊరికి కి వెళ్తున్నప్పుడు పగ లైనా రాత్ర యినా ఇంట్లో ఎటువంటి విలువైన బంగారు ఆభరణాలు ,వెండి వస్తువులు ,విలువైన ఆభరణాలు, నగదు ఉంచ రాదని , బయటకు వెళ్ళేటప్పుడు పోలీస్ వారికి తెలియజేస్తే నిఘా పెట్టడం జరుగుతుందని జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఒక ప్రకటన లో శనివారం తెలిపారు , అలాగే ఎల్. హెచ్ .ఎం. ఎస్ సౌకర్యమును ఉపయోగించు కోవాలని ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని విస్తృతంగా మండలం లోని అన్ని గ్రామాల లోనూ ఆటోలో ప్రచారం నిర్వహించారు. ఈ సిస్టమ్ ద్వారా ప్రచారం నిర్వహించిన కిర్లంపూడి ఎస్ ఐ జి సతీష్ ని సిబ్బంది జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## అవినీతి చక్రవర్తే అవినీతి జరిగిందనటాన్ని నవ్వీపోదురు..!

### - నిరూపించలేని నిరాధార ఆరోపణలు మానుకోవాలని హితవు : టిడిపి నాయకులు..

ప్రజాభూమి,చంద్రగిరి




అవినీతి చక్రవర్తే ఉపాధిలో అవినీతి జరిగిందంటూ అనటాన్ని విని జనాలు నవ్విపోదురు గాక అని చంద్రగిరి తెలుగు తమ్ముళ్లు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన ఉపాధి హామీ పనులలో భారీ ఎత్తున అవినీతి జరిగిందంటూ చెవిరెడ్డి తన కరపత్రం బులుగు మీడియా ద్వారా దుష్ప్రచారం చేయటాన్ని ఖండిస్తూ చంద్రగిరి మండల పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లి నేని సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పైన, ఆయన కుటుంబం పైన ఎలాంటి ఆధారాలు లేకుండా గ్లోబల్ ప్రచారానికి, చెవిరెడ్డి ఒడిగట్టాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. చెవిరెడ్డి పది సంవత్సరాలు చంద్రగిరికి ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆ సమయంలో అవినీతిపైన ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ఎవరు అనుభవించలేనని, పదవులను చెవిరెడ్డి అనుభవించి, అవినీతి సామ్రాజ్యాదీసుడుగా పేరుగాంచారని ఎద్దేవ చేశారు.చెవిరెడ్డి తన అక్రమ సంపాదనతో ఏ ప్రజా ప్రతినిధి ఇవ్వలేనన్నీ తాయిలాల ను ఇచ్చి, ప్రజలను మోసగించారని అన్నారు.చెవిరెడ్డి హయాంలో తుడా నిధులలో జరిగిన అక్రమాలు అందరికీ తెలిసిందే అన్నారు.

చెవిరెడ్డి అనబడే అవినీతి బ్రాండ్ అంబాసిడర్ అనబడే నీ ఆధ్వర్యంలో పచ్చని అడవులు కూడా, బలి అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిని 10 సంవత్సరాలు అన్ని విధాలుగా దోచుకున్నది, చాలక అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నానిని విమర్శించటం ఏమిటన్నారు.చెవిరెడ్డికి చేతనైతే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సూచనలు, సలహాలు ఇవ్వాలే గాని, లేనిపోని నిరాధార పసలేని ఆరోపణలు చేయటం సరికాదన్నారు.ఎన్నో రోజులుగా చంద్రగిరి వాసులు కలగంటున్నా గోవింద ధామాన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టటం, మురుగు నీటి కాలువలు నిర్మాణాలు చేస్తుండటం, ఎంపీడీవో కార్యాలయ నిర్మాణానికి పూనుకోవటం, వంటి అభివృద్ధి పనులను చూసి తాను ఎక్కడ మరుగున పడిపోతానోనని, అభద్రత భావానికి గురి అయ్యి చెవిరెడ్డి తప్పుడు ప్రచారాలకు దిగటం, సహించరాని చర్య అన్నారు. చెవిరెడ్డి పది సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధిని కేవలం 10 నెలలో ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తుండటాన్ని అభినందించాల్సింది పోయి, తప్పుడు ఆరోపణలకు దిగటం ఏమిటంటూ రమేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజల ముందు చెవిరెడ్డి కుప్పిగతులు పనికి రావని, నాని ని ఎమ్మెల్యేగా గెలిపించి చెప్పారని గుర్తు చేశారు. దేశంలోనే నీ కన్నా మించిన అవినీతి పరుడు లేడని, సాక్షాధారాలతో సహా తాము నిరూపిస్తామని ఆయన చెవిరెడ్డికి సవాల్ విసిరారు.జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు శివకోటి రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలోని క్షేత్ర సహాయకులు అవినీతి పాల్పడ్డారని, ఆరోపించడాన్ని తాను వ్యతిరేకిస్తున్నా మన్నారు.చెవిరెడ్డి కుటుంబ సభ్యుల కన్నా అవినీతిపరులు ఎవరైనా ఉన్నారా అని, చంద్రగిరి నియోజకవర్గంలోని ఏ చిన్న బిడ్డను అడిగిన లేరని టక్కున సమాధానం చెప్తారు అన్నారు.కాలనీల పేరు కోట్ల రూపాయలను సంపాదించిన చెవిరెడ్డి ఎమ్మెల్యే నానిని మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. వేలాది ఇసుక ట్రిప్పులను స్వర్ణముఖి నది నుంచి తరలించి, పలువురి చావుకు కారుకులైన చెవిరెడ్డి ,చంద్రగిరి నియోజకవర్గంలో ఏదో జరుగుతుందని మాట్లాడటం వింతగా ఉందన్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో జరిగేది అభివృద్ధి ,సంక్షేమం అని గమనించాలన్నారు.తుడా నిధులను నిలువున దోపిడీ చేసిన అవినీతి చక్రవర్తి చెవిరెడ్డికి ఉపాధి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ బాషా మండల పార్టీ ఉపాధ్యక్షుడు అత్తూరు తులసీశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రాయల్,కాపు వీధి సునీల్, వినోద్ కుమార్ రెడ్డి,గోపి,టిడిపి నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులు వేగవంతం చేయండి : ఎమ్మెల్యే చినరాజప్ప

ప్రజాభూమి, సామర్లకోట,



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మేజర్ డ్రెయిన్ కల్వర్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశించారు. సామర్లకోట పట్టణంలోని మఠం సెంటర్లో నిర్మాణంలో ఉన్న మేజర్ డ్రైన్ పై కల్వర్ట్ పనులను ఎమ్మెల్యే చినరాజప్ప శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కల్వర్టుకు స్లాబ్ రాళ్ళు ఏర్పాటు పనులను పరిశీలించి నాణ్యత పై ఆరా తీశారు. త్వరితంగా పనులు పూర్తి చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు కంటే జగదీష్ మోహన్, వల్లూరి దొరబాబు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, తదితరులు ఉన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం

## జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ ఆధ్వర్యములో శిక్షణ

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా(శ్రీ శిరంగురంగనాయకమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భీమనపల్లి నందు జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్, క్రీడలందు ఉదయం 6 గంటల నుండి 8:00 వరకు సాయంత్రం ఐదు గంటల నుండి 6:30 వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని పిడి కామన మధుసూదన్ రావు తెలియజేశారు. శనివారం పాటశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపిటీసీ శ్రీమతి నాగులాపల్లి శేషవేణి ,పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీ గుర్లింక వీర వెంకట సూర్యనారాయణమూర్తి (చిన్నా) చిన్న పాల్గొని మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఉల్లాసానికి చాలా ఉపయోగపడతాయని ఆటలు మనోధైర్యాన్ని,గుండె నిబ్బరాన్ని కలిగిస్తాయన్నారు. ఒడిదుడుకులను తట్టుకునే శక్తి క్రీడాకారుల్లో మెండుగా ఉంటుందని పిల్లలందరూ ఈ క్రీడా శిక్షణా తరగతులలో పాల్గొని మంచి క్రీడాకారులుగా తయారవ్వాలని వారు అభిలాషించారు శిక్షణ అందిస్తున్న పీడీలు కామన్ మధుసూదన్ రావు, కరాటం ప్రసాద్, కట్రీరెడ్డి రాములను వారు అభినందించారు.

## బి.సి.ల కులగణన చేపట్టడం బి.ఎస్.పి విజయం

ప్రజాభూమి అమలాపురం



కేంద్ర ప్రభుత్వం జనగణన తో పాటు బీసీ కులగణన జరపాలని నిర్ణయించడం వెనుక బహుజన్ సమాజ్ పార్టీ 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కుసుమ వెంకటేశ్వరరావు అన్నారు. బీసీల సమస్యే ఈ దేశ సమస్య" అని కన్సీరామ్ కేంద్ర ప్రభుత్వం పై నడిపిన పోరుబాటను మాయావతి కొనసాగిస్తూ వస్తున్నారని అన్నారు. గత నెల ఏప్రిల్ 11న మహాత్మ పూలే జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో "బీసీ కులగణన జరపాలని, జనాభా శాతం మేరకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్ని కలెక్టరేట్ల వద్ద మహా ధర్నాను నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా ఇంచార్జ్ కాండ్రేగుల నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు బిసి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వచ్చాయని, బహుజన సమాజ్ పార్టీ ఒత్తిడి మేరకు కులగనను ప్రకటించి వారి విజయంగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి "బీసీ కులగణన– బిఎస్పి విజయం "అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మరో జిల్లా ఇంచార్జ్ కాశీ లక్ష్మీ భవాని, జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి భీమారావు, జుత్తుగా సత్యన్నారాయణ అమలాపురం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు, ముమ్మిడివరం అధ్యక్షులు బడుగు భీమేశ్వరరావు, రాజోలు అధ్యక్షులు ఆకుమర్తి భూషణం, కుసుమ శ్రీనివాస్, పరమట వెంకట శ్రీను, జె.యస్.డి. రాజు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులుగా ఎం ఎన్ వి ప్రసాద్.





ప్రజాభూమి,రామచంద్రాపురం.

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా ఎం ఎన్ వి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురంలో కోనసీమ జిల్లా సర్వసభ్య సమావేశము ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కే స్వాతిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి సోమసుందరం తదితర నాయకులు పాల్గొని ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షునిగా ఎం ఎన్ వి ప్రసాద్ ఏకగ్రీవం కాగా ఉపాధ్యక్షులుగా బోడపాటి వరప్రసాద్, కోసూరి అప్పారావు, లంకలపల్లి పణికుమార్ లు ప్రధాన కార్యదర్శిగాకాటే భీమశంకరం, కోశాధికారిగా యం.వి . అబ్బాస్ ,సహాయ కార్యదర్శులుగా యం.వి దుర్గప్రసాద్, ఏడిద దొరబాబు డి. రాఘవేంద్ర నాయుడు , ముదునూరి శ్రీనివాస్,ఎలక్ట్రానిక్ మీడియా నుండి కార్యనిర్వహక కార్యదర్శి గా పెరవలి వెంకటేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎం ఎన్ వి ప్రసాదుకు శంకుచక్రనామాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఈసంధర్భంగా పూలమాలువేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## శానిటేషన్ పై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి డి. ఎల్. పి ఓ బొజ్జి రాజు.



ప్రజాభూమి అమలాపురం

జిల్లాలో గల పంచాయితీ కార్యదర్శులు అందరూ శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డి. ఎల్. పి.ఓ బొజ్జి రాజు అన్నారు.. అయినవిల్లి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి. భీమారావు అధ్యక్షతన జరిగిన పంచాయతీ కార్యదర్శుల రివ్యూ మీటింగ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ బొజ్జి రాజు మాట్లాడుతూ శానిటేషన్ పై ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉదయం సాయంత్రం చెత్త బండిని గ్రామంలో తప్పనిసరిగా ప్రతి ఇంటి వద్దకు పంపి తడి చెత్తను ,పొడి చెత్తను సేకరించి ఎస్ డబ్ల్యూ డి షెడ్ వద్దకు తీసుకుని వెళ్లి సేంద్రియ ఎరువుగా తయారు చేయాలని, గ్రామాలలో ప్లాస్టిక్కు నిషేధానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చి గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు, నాయకులతో సమన్వయం చేసుకొని అవగాహన ప్రజలకు కల్పించాలన్నారు. గ్రామాలలో చెత్త పోగులు లేకుండా చేయుటకు తగిన శ్రద్ధ తీసుకొని, పంచాయతీ కార్యదర్శులు కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని ,ప్రతి గ్రామాన్ని కూడా సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామం గా తయారు చేయాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా వేసవి కాలంలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు గ్రామ సర్పంచి తో నిర్దిష్టమైనటువంటి ఆలోచన చేసి త్రాగునీరు సమస్యలు లేకుండా తగిన సూచనలు తీసుకొని, ముఖ్యంగా పంచాయతీ శానిటేషన్ కార్మికుల యొక్క ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఎక్కడ చెత్త పోగులు లేకుండా డ్రైన్సు లో నిల్వ ఉన్న మురికిని ,చెత్తను తొలగించాలన్నారు. ఎంపీడీవో భీమారావు మాట్లాడుతూ గ్రామాల్లో శానిటేషన్ విషయంలో అందరూ కూడా శ్రద్ధ తీసుకొని, గ్రామాలలో త్రాగునీరు సమస్యలు లేకుండా అందరూ పంచాయతీ కార్యదర్శులు ఎలెక్ట్ గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పంచాయతీ విస్తరణ అధికారి కే .రామచంద్రరావు ,ప్రత్యేక శానిటేషన్ అధికారి, పంచాయతీ కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు. నల్లచెరువు నేదునూరు గ్రామాలలో ఎస్ డబ్ల్యు డి షెడ్లను పరిశీలించి చెత్త నుండి ఎరువులు తయారు చేయు విధానం అన్ని పంచాయితీ కార్యదర్శులకు మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు.

## విద్యార్థులు బంగారు భవిష్యత్తు కు సమ్మర్ క్యాంపులు: విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా

ప్రజాభూమి అమలాపురం



విద్యార్థిని,విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకై డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్న ట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..వేసవి సెలవు ల్లో విద్యార్థులు పాఠశాల నుండి దూరం కాకుండా, వేసవి వేడిమి ప్రభావానికి లోనవకుండా ఉండేందు కు, జిల్లాలో విద్యా శాఖ సూచనల మేరకు జిల్లాలోని వివిధ సబ్జెక్ట్ ఫోరమ్ అధ్యక్షులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించి తొమ్మిది కేంద్రాల్లో సమ్మర్ క్యాంపులు ఏప్రిల్ 24 న ప్రారంభించబడి మే 10వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నారు. అమలాపురం, మమ్మిడి వరం, రామచంద్రపురం, ఏడిద, రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట వంటి ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల కేంద్రాలలో ఈ శిక్షణా తరగతులు కొనసాగుతు న్నాయన్నారు. ఈ తరగ తుల్లో విద్యార్థులకు సబ్జెక్టుల ప్రాథమిక భావనలు, హ్యాండ్ రైటింగ్ మెరుగుదల, డ్రాయింగ్ నైపుణ్యాలు, శారీరక వ్యాయామాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ వంటి అంశాలలో నైపు ణ్యాలు అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శిక్షణలు అందించబడు తున్నాయన్నారు. ప్రతి కేంద్రంలో 70 మందికి పైగా విద్యార్థులు హాజరై ఉత్సాహంగా పాల్గొనడ మే కాకుండా, వారి ప్రతిభ ను చాటి చూపుతున్నా రన్నారు. మే 9వ తేదీన "కెరీర్ గైడెన్స్" పేరుతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడు తుంద న్నారు. ఇందులో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యా ఉద్యోగావకాశాలపై రిసోర్స్ పర్సన్లు సమగ్రం గా మార్గనిర్దేశనం చేస్తారన్నారు. 1 మే 10వ తేదీన శిక్షణా తరగతుల ను విజయవంతంగా నిర్వహించిన ఉపా ధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించనున్నామ న్నారు ఈ ప్రోగ్రామ్‌ను సమర్థవం తంగా సమన్వయం చేయడం లో జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్ర హ్మణ్యం, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. రాంబాబు, ఉప విద్యా శాఖ అధికారులు రామచంద్రపురం, కొత్తపేట, అమలా పురం వారు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అంతేగాక, జిల్లా పరీక్షల విభాగం నుండి కమిషనర్ ఆఫ్ నేషనల్ బీర హనుమంతరావు వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు మరియు సబ్జెక్ట్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు కూడా ఈ కార్యక్రమాల సమన్వయ బాధ్యతను శ్రద్ధగా నిర్వహిస్తూ, శిక్షణా శిబిరాల విజయవంతమై న అమలులో తన వంతు సహకారం అందిస్తున్నా రు.విద్యార్థుల ఆరో గ్యాన్ని దృష్టిలో ఉంచు కుని, దాతల సహకా రంతో ప్రతిరోజూ స్నాక్స్ అందించడం జరుగుతున్నారు. ఈ సమ్మర్ క్యాంపులు విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించడంలో చక్కటి చర్యగా నిలుస్తు న్నాయన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఏపీయూడబ్ల్యూజే మహాసభలో మంత్రి సుభాష్.

**హెల్త్ కార్డులు పునర్దించి,అర్హులకు అక్రిడేషన్లు మంజూరు.**
**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులే.**
**మంత్రి సుభాష్.**

ప్రజాభూమి,రామచంద్రాపురం.





ప్రభుత్వానికి –ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రేయింబవళ్లు పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఏపీయూడబ్ల్యూజే ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసభ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షుడు కే .స్వాతి ప్రసాద్ అధ్యక్షతన శనివారం రామచంద్రపురంలో జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి సుభాష్ మాట్లాడారు. తొలుత పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు శు భాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల స్థితి, గతులు మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జర్నలిస్టుల రక్షణ కోసం జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తామన్నారు. అలాగే హెల్త్ కార్డులు పునరుద్దించటం తో పాటు, అర్హులైన వారికి అక్రిడిటేషన్లు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అందేలా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందజేస్తామన్నారు. జర్నలిస్టుల కష్టాలు తనకు తెలుసని, సరైన వేతనాలు లేకున్నా, కేవలం గౌరవం కోసం పనిచేసే జర్నలిస్టులు ఉన్నారన్నారు. జర్నలిస్టులు వాస్తవాలు రాయడంలో ముందుండాలని, కల్పితాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల ఆరోగ్య రక్షణ కోసం రామచంద్రపురంలో త్వరలోనే రామచంద్రపురంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఐజేయు జాతీయ కార్యదర్శి డి సోమ సుందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు వేతన చట్టం అమలు చేయాలని, దాడులు జరగకుండా పటిష్ట రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడుల విషయమై ప్రపంచంలోని 180 దేశాల్లో పోలిస్తే మన దేశం 151 వ స్థానంలో ఉండడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల వేతన చట్టం 1955లో తీసుకొచ్చినప్పటికీ నేటికీ అమలు కాలేదన్నారు. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం పాలక పక్షాలు కృషిచేసి చత్తీస్గఢ్ రాష్ట్రం తరహా చట్టాలు తీసుకురావాలన్నారు. జర్నలిస్టులకు వృత్తి భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కే స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలబడి, అన్ని విధాలుగా సహకరిస్తున్న మంత్రి సుభాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం పట్ల మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే కోనసీమ జిల్లా రామచంద్రపురం శాఖ ఆధ్వర్యంలో మంత్రి సుభాష్ ను ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మండేలా శ్రీరామ మూర్తి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎంపీపీ అంబటి భవాని, తదితరులు జర్న లిస్టులు ఉద్దేశించి సభలో మాట్లాడారు. ఈ కార్యక్ర మానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు, పాల్గొన్నారు.

## 2027 గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించుకుందాం

### ఎపి అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ.

ప్రజాభూమి,రామచంద్రపురం.





2027 లో రానున్న గోదావరి పుష్కరాలను ఘనంగా క్షేమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు అధికారులకు సూచించారు. ఈమేరకు శనివారం మధ్యాహ్నం రామచంద్రాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలలో ఉన్న పుష్కర ఘాట్ల లో మరమ్మత్తులు వసతుల కల్పనపై రామచంద్రాపురం ఆర్డీవో దేవరకొండ అఖిల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోగేశ్వరరావు మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ రానున్న గోదావరి పుష్కరాలను ఘనంగా, క్షేమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పుష్కర ఘాట్లలో ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో పుష్కర ఘాట్ లను పరిశీలించి తమ శాఖల పరిధిలో కల్పించాల్సిన వసతులపై ఓ అంచనాకు రావాలన్నారు. పుష్కర ఘాట్లు మరమ్మత్తులు, వసతుల కల్పనపై అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో మరో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షిస్తామన్నారు. ఆర్డీవో దేవరకొండ అఖిల మాట్లాడుతూ రామచంద్ర పురం రెవెన్యూ డివిజన్ పరిధిలో కే గంగవరం మండలంలో 14, కపిలేశ్వరపురం మండలంలో 8 పుష్కర ఘాట్లు ఉన్నాయన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలు పుష్కర పుణ్య స్నానాల కోసం ఇతర జిల్లాలకు వెళ్లకుండా ఇక్కడే అవసరమైన వసతులు కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులందరూ వారి పరిధిలో గల పుష్కర ఘాట్లకు వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కల్పించాల్సిన వసతులు, ఏర్పాట్లపై అంచనాలు తయారు చేయాలన్నారు. అంచనాలు త్వరగా తయారుచేసి ఆర్డీవో కార్యాలయానికి అందజేస్తే వాటిని క్రోడీకరించుకొని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. దీంతో త్వరితగతిన అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. అధికారులందరూ ప్రజా ప్రతినిధులతో చర్చించి అంచనాలు తయారు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం ,కపిలేశ్వరపురం కే గంగవరం ఎంపీడీవోలు చిన్నారావు ,శ్రీనివాస్, రెవెన్యూ ఇరిగేషన్ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఫిషరీస్ ఫైర్ డిపార్ట్మెంట్ల. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: అఖిలభారత రైతు కూలీ సంఘం డిమాండ్

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దళారీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అరికట్టి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత కూలి సంఘం ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమ శంకరం, పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలకు కల్లాల్లో నిలువ ఉన్న ధాన్యం, ఇంకా కోత కొయ్యవలసిన పంట తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు . ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మబ్బులు, ఉరుములు, చినుకులు వల్ల రైతు గుండెల్లో గుబులు పుట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల తడిసిపోవడం జరిగిందని అన్నారు .దళారీలు వడ్లలో తేమశాతం ఉందని, ఉందని కుంటి సాకులతో 75 కిలోల బస్తాను 1550 రూపాయలకు ధాన్యం కొనుగోలుదారులు, సిబ్బంది దోచుకోవడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. రైస్ మిల్లర్స్ సిండికేట్ గా ఏర్పడి రైతులను దోచుకుంటు న్నారని. 2024-2025 సంవత్సరం ఖరీఫ్ లో ప్రభుత్వం కనీస మద్దతు ధర 2,300 రూపాయలుగా నిర్ణయించిందని. 2025-2026 మద్దతు ధర2,300 రూపాయలు ఉందని. రాష్ట్రంలో 75 కిలోల బస్తాకు 1725 రూపాయలుగా మద్దతు ధర గా ప్రభుత్వమే నిర్ణయించిందని. వాతావరణం అనుకూలంగా లేదని ఉద్దేశంతో 75 కీలో బస్తాకు 175 రూపాయలు రైతు దగ్గర నుంచి దోచుకోవడానికి దళారీలు చూస్తున్నారని ధ్వజమెత్తారు. చిన్న, సన్న కారు రైతులు మార్కెట్లో నిలువు దోపిడికి గురవుతున్నారని. ఇంకా కొయ్యల్సిన పంట 50 శాతం, కల్లాల్లో నిల్వ ఉన్న పంట 50 శాతం ఉండటం తో రైతులు తీవ్రంగా నష్టపోయి లబోదిబోమంటున్నారని అన్నారు. రైతులకు సరైన అవగాహన లేక ఈ క్రాఫ్ లో జాయిన్ అవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించక అనేక ఇబ్బందులకు రైతులు గురవుతున్నారని అన్నారు. రైతు రాజ్యమే తమ లక్ష్యమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఉమ్మడి కూటమి ప్రభుత్వం నేడు రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై అధికారులు వ్యవసాయ రంగాన్ని దళారులకు వదిలేసారని. తక్షణమే ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రకటించి , ఆర్బీకే ల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పీపి సీలు ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా, ఏ ఒక్క రైతు దళారీలు చేత నమ్మి మోసపోకుండా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు.



## అంగన్వాడి సెంటర్లలోని బాల,బాలికలకు ఆధార్ నమోదు

ప్రజాభూమి, పులివెందుల



ఈనెల 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్దేశించిన సచివాలయాలలో అంగన్వాడి సెంటర్లలోని బాల బాలికలకు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకట నలో తెలియజేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయో మెట్రిక్ అప్డేషన్,డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈనెల 5న పెద్ద రంగాపురం సచివాల యం, ఆరవ తేదీన సీయోను పురం సచివాలయం, 7న బయమ్మ తోట, 8న మిస్సమ్మ బంగ్లా, 12న గుంత బజార్, వెంకటాపురం సచివాలయం, 13న బాకరాపురం ప్రశాంతి నగర సచివాలయం,14 న నగరిగుట్ట,అంకాళమ్మపేట సచివాలయం, 15న రాజీవ్ కాలనీ,పెద్ద కొండప్ప కాలనీ సచివాలయా లు ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఉచిత అడ్మిషన్లు ప్రారంభం

ప్రజా భూమి ముద్దనూరు



విద్యా కు చట్టం 2009 ప్రకారం 2025-26 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి ప్రవేశానికి ఉచిత అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతికి ప్రవేశానికి విద్యార్థులు ప్రవేశానికి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికైతే 1,20,000. పట్టణ ప్రాంత కుటుంబాలకు లక్షా నలభై 4వేల ఆదాయం మించి ఉండరాదు అన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 15లోగా ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు.

## 10 ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు - ఎంఈఓ స్టాలిన్ ఐజాక్

ప్రజాభూమి, వేంపల్లె



వైయస్సార్ కడప జిల్లా వేంపల్లి మండలము జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, జెడ్పిహెచ్ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను గురువారం నుండి నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ స్టాలిన్ ఐజాక్ పేర్కొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మార్చి నెలలో జరిగిన 10 తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వైఎస్ఆర్ కడప జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. కావున తెలిపిన మూడు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు హాజరై విద్యార్థుల ఫెయిల్ అయిన సబ్జెక్టులను బోధించి రాబోవు పరీక్షల కోసం సన్నద్ధం చేస్తారన్నారు. ఈ విద్యార్థుల కోసం పాఠశాలలో మంచినీటి సదుపాయం కల్పించాలని తెలియజేయడం జరిగినది అన్నారు, కావున మండలంలోని ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఈ మూడు పాఠశాలలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాల ఏర్పాట్లను పర్యేక్షించిన ఎస్ ఐ శివప్రసాద్

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారి మఠంలో జరిగే శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి గురుపూజా మహోత్స వాల గురించి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక యస్ ఐ బి. శివప్రసాద్. రేపటి ఉదయం 04/05/2025 నుండి 09/05/2025 శుక్రవారం వరకు వారం రోజుల పాటు జరుగునని ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. శంకర్ బాలాజీ మాట్లాడు బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. ఆరాధన మహోత్సవాలలో పాల్గొను భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు, ఆటంకాలు కలుగకుండా మంచి నీరు, మజ్జిగ, క్యూ లైన్లలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని మరియు బస్సుల ద్వారా వచ్చే ప్రయాణికులకు ఎండలు ఎక్కువగా వున్న సమాధార్భముగా దారి వెంట ట్రాక్టర్ ద్వారా నీరు చల్లే ఏర్పాట్లు మరియు ఉచిత అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నామని, భక్తులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి తెలిపారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి తెలిపారు. శనివారం పంచాయతీ సిబ్బంది తో కలిసి ఆయన పలు తాగునీటి బోర్లను పరిశీలించారు. చెడి పోయిన బోర్లను తయారు చేయిస్తామని తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. అవసరం అయిన చోట కొత్త బోర్లు వేయించి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డక్కారమేష్, వేమకుమార్, మడక శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం

ప్రజాభూమి, పులివెందుల



యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పులివెందుల మున్సి పాలిటీ పరిధిలోని జెండా మాను వీధి అంగన్వాడి సెంటర్ లో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకు జరిగే కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు 11 నుండి 18 సంవత్సరాల అమ్మాయిలకు ఒకరికొకరు పరిచయ కార్యక్రమం, భవిష్యత్తు లో వారు నిర్దేశించుకోబేయే లక్ష్యాలు గురించి అవగాహన కల్పిస్తూ, వ్యక్తుల మధ్య సత్సంబంధాలు ఎలా ఉండాలి అన్న విషయం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది అంజనా,భాను, ఏ ఎన్ ఎం సోమేశ్వరి , అంగన్వాడీ కార్యర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ఉనికిని కాపాడుకునేందుకు పార్టీ తరపున పరిహారం

**లింగాల మండలం నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి**
**మా నాయకుల గురించి మాట్లాడే స్థాయి మీకు లేదు**
**టిడిపిమాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



లింగాల మండలం వైకాపా నాయకులు నోరు అదు పులో పెట్టుకొని మాట్లాడాలని, మా నాయకుడు బీటెక్ రవిని విమర్శించే స్థాయి మీకు లేదని, తొందరలో ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు, సీని యర్ నాయకుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, (బ్రాహ్మణ పల్లె) సారెడ్డి గంగాధర్ రెడ్డి లు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేవలం పేరు కోసమే అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను అప్పటి ముఖ్యమంత్రి చేత ప్రారంభోత్సవంచేయించారు అన్నారు. పెండింగ్ ఉన్న నిర్మాణాలు ఎందుకు ప్రారంభించారు అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వం లో కోట్లలో బిల్లులు పెండింగ్ లో పెట్టారు అన్నారు. కాంట్రాక్టర్లకు జగన్ మోహన్ రెడ్డి బిల్లులు ఇవ్వకపోవడం వల్లే కొన్ని నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయి గుర్తు చేశారు. మెడికల్ కాలేజ్ పూర్తి నిర్మాణం కాకపోయినా ప్రారంభించారు అన్నారు. 2017 సంవత్సరంలో గాలి వానలకు నష్టపోయిన పంటలకు టిడిపి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది అన్నారు. పార్టీ తరపున రైతులను వైకాపా నాయకులు జగన్ మోహన్ రెడ్డిని కోరితే అయ్యే పని కూడా కాదు అన్నారు. ఇప్పుడు పార్టీ తరపున కోటీ ముప్పై లక్షలు చెల్లిస్తాం అంటున్నారు. 2023 సంవత్సరం లో పవన్ కళ్యాణ్ ఒక్కో కౌలు రైతుకు లక్ష రూపాయలు చొప్పున సాయం చేశారు అన్నా రు. అప్పటికి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే కూడా కాలే దు అన్నారు. ఒక ముఖ్యమంత్రిగా చేసిన జగన్ ఒక్కో హెక్టార్ కు 21, 000 రూ ఇస్తాం అని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. గత 47 సంవత్సరాలుగా పులివెందుల ప్రజలు వైయస్ కుటుంబానికి అండగా ఉన్నారు అన్నారు. నష్టపోయిన రైతులకు కనీసం 50 వేలు సాయం చేయలేరా అని ప్రశ్నించారు. కేవలం పులివెందుల లో ఉనికి కోసం జగన్ రైతులకు పార్టీ తరపున పరిహారం ఇస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని లింగాల మండల నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి, ఇష్టానుసారం మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారు అన్నారు.మా నాయకుడు బీటెక్ రవి గురించి మాట్లాడే స్థాయి మీకు లేదు అని గుర్తు చేశారు.

## క్యాబేజీ గడ్డల మాటున ఎర్రచందనం అక్రమ రవాణా : 84 ఎర్రచందనం దుంగలు మినీ ఐచర్ లారీ, స్వాధీనం

**డ్రైవర్ పరార్ ఫోన్ ట్రాఫిక్ ద్వారా స్మగ్లర్లను పట్టుకుంటాం**
**కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్, సబ్ డి ఎఫ్ ఓ స్వామి వివేకానంద.**

ప్రజా భూమి ఒంటిమిట్ట:





క్యాబేజీ గడ్డల మాటున అక్రమంగా రవాణా సాగిస్తున్న ఎర్రచందనం దుంగలను డీఎఫ్ఓ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారులు సిద్ధవటం మండలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం ఉదయం దాడులు చేయగా మినీ ఐచర్ వాహనంలో క్యాబేజీ గడ్డల మాటున అక్రమంగా తరలిస్తున్న 84 ఎర్రచందనం దుంగలను మినీ ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ తెలిపారు పట్టుబడిన వాహనాన్ని ఎర్రచందనం దుంగలను ఒంటిమిట్ట ఫారెస్ట్ బంగ్లాకు తరలించామని అన్నారు పట్టుబడిన ఎర్రచందనం (2.25 టన్నుల) బరువు ఉండగా వీటి విలువ 11 లక్షలు ఉంటుందని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు ఒకరు పరారీ కాగ మరో ముద్దాయి బి మురళి, తండ్రి పేరు బి ఎర్రయ్య బోయపల్లి గ్రామం రేగళ్ల మండలం పీలేరు అన్నమయ్య జిల్లా వాసిగ తెలిపారు ఎర్రచందనం అక్రమ రవాణాకు సహకరించిన స్మగ్లర్లను ఫోన్ ట్రాపింగ్ ద్వారా త్వరలో పట్టుకుంటామని ఫారెస్ట్, ఎన్ఫోర్స్మెంట్, స్థానిక పోలీసుల సహకారంతో విచారణ జరుపుతున్నామని అక్రమంగా ఎర్రచందనం రవాణా పై గట్టి చర్యలు తీసుకుంటామని డిఎఫ్ఓ వినీత్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కడప ఎఫ్ ఆర్ ఓ కె ప్రసాద్, ఒంటిమిట్ట ఇన్చార్జ్ ఎఫ్ ఆర్ ఓ పి బాలసుబ్రమణ్యం, డిఆర్ఓ జే నాగు నాయక్, ఎఫ్ ఎస్ ఓ ఎస్ శ్రీనివాసులు, ఎఫ్ బి ఓ జి సుబ్రహ్మణ్యం, ఎఫ్ బి ఓ ఎఫ్ సుధాకర్, ఎఫ్ బి ఓ పి ఇంద్ర, ఎం ఆంజనేయనాయక్, సురేష్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి తిరున్నాళ్లలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం





బ్రహ్మంగారిమఠం మండలం పలుగురాళ్ళపల్లె పంచాయతీ కొత్తపల్లె గ్రామం నందు వెలసిన శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి దేవస్థాన తిరునాళ్లలో పాల్గొన్న పుట్టా సుధాకర్ యాదవ్. కొత్తపల్లె గ్రామ నాయకులు ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎద్ల బండ లాగుడు పోటీలను మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు.అనంతరం 94.00 లక్షల రూపాయలతో నిర్మించిన బి టీ రోడ్డును నాయకులు కార్యకర్తల నడుమ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, ముడమాల పోలీరెడ్డి, ఎస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, మరియు కొత్తపల్లె గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని అపద్ధాలు చెప్పారు :రెండవ సారి శంఖు స్థాపన అవసరమా?

**మళ్ళీ పెళ్లికి ఇంత ఆర్భాటం, అట్టహాసం అవసరమా?**
**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**
**రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి.**

ప్రజా భూమి, కడప సిటీ :



కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారంమీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో అమరావతికి అన్ని రకాలుగా సంపూర్ణ మద్ధతిచ్చాం అని ప్రధాని మోడీ బహిరంగ సభలో చెప్పడం విడ్డూరం అని ఆయన ధ్వజమెత్తారు.బొంకరా బొంకారా పోలిగా అంటే టంగు టూరి మిరియాలు తాటికాయ అంత అన్నట్లుంది. పిల్లికి బిక్షం వేసినట్లు ఈ పది సంవత్సరా లలో మోడీ ప్రభుత్వం అమరావతికి ఇచ్చింది కేవలం రెండు వేల ఐదువందల కోట్లు మాత్ర మే అన్నారు.2015 అక్టోబర్ 22న విజయదశమి నాడు పా ర్లమెంటు మట్టి,యమునా నది నీటిని తెచ్చి అట్టహాసంగా ప్ర జా సమక్షం లో ప్రధాని రాజా ధాని అమరావతి కిశంఖు స్థాపన చేశారు.ఢిల్లీని మించిన రాజ ధానిని ఏర్పాటుచేస్తామన్నారు 10 ఏళ్ల తర్వాత చూస్తే వద్దండ రాయుని పాలెం వద్ద వేసిన శిలాఫలకం రాయికూడా లేదు. చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మ ళ్ళీ అన్నట్లు ఒక సారి శంఖు స్థ పన చేసిన దానికి రెండవ సారి శంఖు స్థాపన అవసరమా?మళ్ళీ పెళ్లికి ఇంత ఆర్భాటం, అట్టహాసం అవసరమా? అతి సర్వత్రా వర్జయేత్ అన్నారు పెద్దలు.రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా గురించి, రా యలసీమకు,ఉత్తరాంధ్రకు బు ం దేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ,కడప జిల్లా లో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం,దుగరాజ పట్నం ఓడ రేవు తదితర అంశాలను ప్రధాని ప్రస్తావించక పోవడం గర్హనీయం.విభజన చట్టం లో సెక్షన్ 94 లో పేర్కొన్న విధంగా రాజధాని అమరావతి కి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు. అమరావతి సభకు వెళ్లి వస్తూ వె లుగు సీసీ నాగరాజు రోడ్డు ప్ర మాదంలో మరణించడం విచా రకరం.నాగరాజు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని అ యన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, డిసిసి కార్యదర్శి ఏకాదశి రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దు ల్ సత్తార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి సంగటి చిన్న సుబ్బారెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫిఖ్ ఖాన్, శ్యామలమ్మ ,యూసఫ్, అమ ర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల జీవితభద్రతకుకూటమి భరోసా.!

**-35 ఏళ్ల క్రీడాకారుల కలను 35 రోజుల్లోనే నెరవేర్చాం..**
**-శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు..**

ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)



క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమని, కానీ క్రీడల కారణంగా క్రీడాకారుడికి చేకూరే శారీరక, మానసిక స్థైర్యం అసాధారణమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్లో నిర్వహించిన వార్షిక ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న 400 మంది క్రీడాకారులకు శనివారం ఆయన చేతులు మీదుగా క్రీడాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ గతంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సైతం వారి భవిష్యత్తు పట్ల అభద్రతా భావం ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో లేదన్నారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు క్రీడాకారులకు జీవిత భద్రతను కల్పిస్తూ ప్రభుత్వ కొలువుల్లో రాతపరీక్ష లేకుండా సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఇకపై ఏ నోటిఫికేషన్ విడుదలైనా రాత పరీక్ష లేకుండా క్రీడాకారులు సాధించిన మెడల్స్, వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. 35 ఏళ్ల క్రితం పలువురు క్రీడాకారులు రాతపరీక్ష లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ దృష్టికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి 35 ఏళ్ల క్రీడాకారుల కలను 35 రోజుల్లోనే సాకారం చేశామన్నారు. రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారుడికి గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారిజంటల్ రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దీని కారణంగా ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో రాష్ట్రవ్యాప్తంగా 421 మంది క్రీడాకారులకు ఉద్యోగ భద్రత లభిస్తుందని వివరించారు. దేశ గౌరవాన్ని, రాష్ట్ర గౌరవాన్ని పెంపొందించే క్రీడాకారులకు సముచితస్థానం కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావిస్తూ సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా క్రీడాకారులకు రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ క్రీడావసతులను కల్పించేందుకు క్రీడావసతులను కల్పించేందుకు క్రీడాప్రాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారి కోసం క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే శాప్ కల్పిస్తున్న క్రీడాసదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు మరింత మెరుగ్గా రాణించి క్రీడల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల డీఎస్డీఓలు సయ్యద్ సాహెబ్, బాలాజీ, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, శాప్ కోచ్లు, డీఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం స్థానిక రాజ్యలక్ష్మీ నగర్ అంది గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) 2025-26 విద్యాసంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకి అభ్యర్థినులు దరఖాస్తు సు చేసుకోవచ్చునేసి ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరి తెలిపారు.ఆహ్వానం 3వ తరగతిలో ST లేక, 32 SC లకు 5, బీసీలకు 2, అసీలకు 1 సీటు చొప్పున ఖాళీలు ఉన్నాయి. అలాగే 4వ తరగతి నుండి వతరగతి అని సీట్లకు విఓ 7విద్యార్థినులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలశ్నరు. వివరాలకు 8333925183,7780643240 -సంప్ర దించాలన్నారు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరి తెలిపారు

## డిజైన్ స్లేట్ కార్మికుల కూలిరేట్లను వెంటనే పెంచాలి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురడిజైన్ స్లేట్ అండ్ ముజాయిక్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పారిశ్రామిక వాడ ఎస్టేట్ నందు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, సిఐటియు టౌన్ కార్యదర్శి పి రూబెన్ పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కార్మికులతో జరిగిన కూలీరెట్ల అగ్రిమెంటు కాల పరిమితి ముగిసిందని నూతన ఒప్పందాన్ని చేసుకొని కూలి రేట్లు వెంటనే పెంచాలని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ప్రస్తుతం చెల్లిస్తున్న కూలీలు ఏమాత్రం సరిపోవటం లేదని ఆపరేటర్ కు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ 297 నుండి 371/- రూపాయలు పెంచాలని, హెల్పర్ కు రూ.294 నుండి రూ.367/- పెంచాలని స్ప్లిట్టర్ కు రూ.320 నుండి 400/- కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. క్యాలిబ్రేషన్ కార్మికులకు రూ.150 రూపాయలు నుండి రూ.187/- పెంచాలని, ముజాయిక్ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న కూలీలకు అదనంగా 25 శాతం పెంచాలని అన్నారు. కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, కార్మికులు ప్రమాదాలు జరిగితే గాయం మానేవరకు మెడికల్ ఖర్చు, చట్టపకారం కూలీలు కార్మికులకు యజమానే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ డ్యూటీ చేసిన కార్మికులకు పారిశ్రామిక వాడలోని క్యాంటీన్ ఫుల్ భోజనం ధరను కార్మికులకు ఇవ్వాలని వారు యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓనర్స్ అసోసియేషన్స్ కార్యాలయంలో నూతన అగ్రిమెంటు సంబంధించిన కూలి రెట్ల తో కూడిన నోటీసును అసోసియేషన్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. 14 రోజుల్లో లోపల కూలీలు పెంచకపోయినచో కార్మికులు ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని ఓనర్ అసోసియేషన్ వారికి నోటీస్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బాల శేషయ్య, టి రాములు వెంకటేశ్వర రెడ్డి, మాబు, యాకోబు, బాబు, స్వామి రమేష్ లక్ష్మయ్య, మల్లమ్మ నాగులు, అంజి, బ్రహ్మయ్య, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 54 వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని కమల సీబీఎస్సీ స్కూలు గ్రౌండ్స్ లో 54వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ ఘనంగా ప్రారంభమయ్యాయి.కమల ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పవన్, లైన్స్ క్లబ్ చైర్మన్ రామకృష్ణ లు కలిసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల చైర్మన్ పవన్ మాట్లాడుతూ గెలుపొందిన వారు ఉప్పొంగక, ఓటమి చెందిన వారు కృంగిపోకుండా ఉండాలా అన్నదే క్రీడారంగంలో నేర్పించిన గుణపాఠం అన్నారు. ఇందుకోసమే ప్రపంచ స్థాయిలో పోటీలు జరగటం ఓటమి గెలుపులను సమానంగా స్వీకరించటంతో విశ్వంలో క్రీడలపై ఇంత ప్రాముఖ్యత పెరిగింది అన్నారు. పోటీల్లో ప్రతిపకణ పరిచిన క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గుర్తింపు తెచ్చుకోవాలని క్రీడాకారులను కోరారు. లైన్స్ క్లబ్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూమార్కాపురంలో ఇటువంటి పోటీలు నిర్వహించడం మాకు సంతోషం కలిగిస్తుంది అన్నారు. ఇలాంటి పోటీలోని నిర్వహిస్తే తమ సహకారంఎల్లవేళలాఉంటుందన్నారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్సెక్రటరీ రామాంజనేయులు, జిల్లా హ్యాండ్ బాల్ సెక్రటరీలు రవికుమార్ శ్రీకాంత్ గణేష్ ,లక్ష్మణ్, మహబూబ్ బాషా, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి చంద్రశేఖర రావు, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిని స్వాగతించండి అసత్య ప్రచారాలు మానుకోండి టిడిపి నాయకులు

ప్రజా భూమి,రామచంద్రపురం



చంద్రగిరి నియోజకవర్గంలో గత పది నెలలుగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే పులివర్తి నాని పై ఆరోపణలు చేస్తున్నారని రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకలతిరుమలరెడ్డి అన్నారు. రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ గత పది నెలలుగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించండి, అసత్య ఆరోపణలు మానుకోవాలని మాజీ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రామచంద్రపురం మండల తెలుగుదేశం నాయకులు హితువు పలికారు. మండలంలో అన్ని పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు,గుండోడు కణం రోడ్డు, నీళ్ల తొట్లు, ఆర్ఓ ప్లాంట్స్, గోకులం షెడ్లు తో పంచాయితీలలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతుంటే అనునిత్యం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఉపాధి హామీ పనులలో గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవినీతి జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతికి జరగకుండా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, జేడీ జగన్, గిరి నాయుడు, జయ చంద్ర నాయుడు, కోటీశ్వరుడు రెడ్డి , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు -ఎస్ఎఫ్ఐడిమాండ్

ప్రజా భూమి, తిరుపతి



ఇంటర్ బోర్డ్ వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ, తిరుపతి జిల్లాలోని కొన్ని ప్రైవేట్ కళాశాలలు ఎంసెట్ కోచింగ్ లేదా రెమెడీయల్ క్లాసుల పేరుతో ఇంటర్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇది విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచుతోందని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయమై ఎస్ ఎఫ్ ఐజిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, నగర కార్యదర్శి శివలు కలిసి రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ (కి ఫిర్యాదు సమర్పించారు. దీనిపై స్పందించిన ఆర్ ఐ ఓ సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే సంబంధిత కళాశాలలకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. **ఎస్ఎఫ్ఐడిమాండ్:** ఇంటర్ బోర్డ్ నిబంధనలను ఉల్లంఘించిన కళాశాలలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల సాయం

### టిడిపి సభ్యత్వం చేసుకోవడంతో రూ.5లక్షల బీమా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము



రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి 5 లక్షల రూపాయల సాయం అందింది. నారాయణపురం పంచాయతీలోని సుఖదేవ్ నగర్ కు చెందిన నర్సింహులు రెండు నెలల క్రితం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. నరసింహులు అంతకు రెండు నెలల క్రితమే టిడిపి సభ్యత్వ నమోదు రెన్యువల్ చేసుకున్నారు. దీంతో విషయం తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ వచ్చేలా చొరవ తీసుకున్నారు. తాజాగా నరసింహులు భార్య సరోజకు 5 లక్షల రూపాయల అకౌంట్లో జమ అయ్యింది. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నరసింహులు ఇంటికి వెళ్లి ఆయన భార్యా పిల్లలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదం ఎలా జరిగింది నరసింహులు మరణం తర్వాత కుటుంబ పోషణ ఎలా అన్న అంశాల గురించి దగ్గుపాటి తెలుసుకున్నారు. మీకు ఏ అవసరం ఉన్నా పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కేవలం 100 రూపాయలతో సభ్యత్వం తీసుకున్నందుకు తమకు 5 లక్షల రూపాయలు సాయం అందిందని ఇందుకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు మంత్రి నారా లోకేష్ కు సరోజ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సాయాన్ని తాను ఎప్పటికీ మరువలేనన్నారు. తెలుగుదేశం పార్టీకి ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆమె ఉద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ తీసుకున్న చొరవ దేశంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. గతంలో 100 రూపాయలు కడితే రెండు లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండేదని కానీ ఇప్పుడు అది ఐదు లక్షలకు పెంచారన్నారు. దురదృష్టవశాత్తు ఇలా ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల సహాయం అందుతుందని ఇలాంటి ఆలోచన చేసిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి కోటి సభ్యత్వాల నమోదు లేదని అది ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమైందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గతంలో అర్బన్ నియోజకవర్గంలో 23 వేలకు మించి సభ్యత్వ నమోదు జరగలేదని.. ఇప్పుడు 70 వేలకుపైగా సభ్యత్వాలు నమోదు చేశామన్నారు. టిడిపి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీతో పాటు తాను కూడా అండగా ఉంటానని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు జయప్రకాశ్ యాదవ్, హాజీవలి , వడ్డే హరి, రాంబాబు, వెంకట రాముడు, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డికి ఎన్టీఆర్ సేవా పురస్కారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




జాతీయ సాంస్కృతిక పురస్కారోత్సవం డాక్టర్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు సందర్భంగా డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలను పాన్ ఇండియా, ఫిలంత్రోఫిక్ సొసైటీ సౌజన్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవాడ లోని హెూటల్ ఐలా పురంలో శనివారం జరిగింది.ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 26 మందిని రాజకీయ, కళ , సాహితీ, సాంస్కృతిక, సేవా రంగాల నుండి ఎంపిక చేసుకుని వారికి డాక్టర్ ఎన్టీఆర్ జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నుండి సేవా రంగం తరపున పెద్దారెడ్డి నాగిరెడ్డి, స్పెంట్ స్వచ్ఛంద సంస్థ ను ఎంపిక ఎంపిక చేయగా ఆయనను ఘనంగా సన్మానించారు. మాజీ డిప్యూటీ స్పీకర్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తదితరులు నాగిరెడ్డికి డాక్టర్ ఎన్టీఆర్ జాతీయ కీర్తి పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించారు. తెలుగు భాషకు మొదటి ప్రాధాన్యత నిచ్చిన మొట్టమొదటి వ్యక్తి ఎన్టీఆర్ అని, తుదివరకూ కూడా అదే భావజాలంతో పరిపాలనలో కూడా ముందుకు వెళ్లారని, వారి పేరిట పురస్కారాలను పొందటం మీ అదృష్టం, మా చేతుల మీదుగా ఇవ్వటం మా అదృష్టం గా భావిస్తున్నామని మండల బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అద్దంకి రాజా, దూండీ రాకేష్,చప్పిడి రాజశేఖర్, కత్తి మండప్రతాప్, నర్సిపల్లి హారిక, కొల్లి రమావతి , రాజశేఖర్, శ్రీనివాసరావు, ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య పౌర సన్మానానికి భారీ ఏర్పాట్లు -ప్రత్యేక వేదిక ముస్తాబు

**-తరలి రానున్న అభిమానులు, తెలుగు తమ్ముళ్లు**
**-భారీ పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





తెలుగు చలనచిత్ర పరిశ్రమ అగ్ర కథానాయకులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును ప్రదానం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆదివారం హిందూపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాలకృష్ణకు పౌర సన్మానం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రత్యేకంగా భారీ వేదికను ఏర్పాటు చేశారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ రత్న, డి.ఎస్.పి వీకే మహేష్ లు క్రీడా మైదానాన్ని పరిశీలించి బందోబస్తు, పార్కింగ్ ఇతర అంశాలపై సూచనలు చేశారు. దీనికి తోడు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ లతోపాటు నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, టిడిపి నేతలు గ్రీన్ పార్క్ నాగరాజు, జెవి అనిల్ కుమార్ తదితర నేతలు క్రీడా మైదానంలో ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి తీసుకోవాల్సిన చర్యలను కార్యకర్తలకు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా సాయంత్రం నాలుగు గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుండడంతో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ రంగానికి చెందిన వివిధ విభాగాల హాస్యనటులు, యాంకర్లను రప్పించి ప్రజలను రంజింపజేయనున్నారు. దీనికి తోడు హిందూపురం నియోజకవర్గంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు, టిడిపి నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రానుండడంతో అందుకు అనుగుణంగా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ట్రాఫిక్ ను మళ్లిస్తున్నట్లు ఇప్పటికే డిఎస్పీ మహేష్ ప్రకటించారు. ఇకపోతే సాయంత్రం ఏడు గంటలకు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సభా ప్రాంగణాన్ని చేరుకుంటారు, అక్కడ ప్రజలకు అభివాదం చేస్తూ వేదిక మీద ఆశీనులైన అనంతరం పెద్ద ఎత్తున పౌర సన్మానం నిర్వహించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి.

**బాలయ్య రెండు రోజుల పర్యటన వివరాలు ఇలా.....**

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆది, సోమవారాల్లో హిందూపురంలో పర్యటిస్తున్నట్లు వ్యక్తిగత కార్యదర్శులు తెలిపారు. ఆదివారం 6: 30 గంటలకు రహమాత్ పురం లో సెంట్రల్ లైటింగ్ ప్రారంభిస్తారన్నారు. 7 గంటలకు ఎంజీఎం క్రీడా మైదానంలో జరిగే పౌర సన్మానంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. అదే విధంగా సోమవారం ఉదయం 8 హిందూపురం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం 9 గంటలకు ఎం జె పి గురుకుల పాఠశాలలో భూమి పూజ చేస్తారన్నారు. అలాగే ఉదయం 10 ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన పట్టాలకు లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు.

## ఆర్డిటిని కాపాడుకుందాం.. ఐక్య ఉద్యమం చేద్దాం ఆర్డిటి సేవలు కొనసాగించాలిఆర్ డి టి పరిరక్షణ ఫోరం

ప్రజాభూమి, అనంతపురము

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ డి టి సంస్థ ఎఫ్సీఆర్ ఏ ను పునరుద్ధరించి, ఆ సంస్థ సేవలు అనంత జిల్లాకు, కర్నూలు, మహబూబ్నగర్, ఇతర కరువు పీడిత ప్రాంతాలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డిటి పరిరక్షణ ఫోరం కోరింది. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో రాజకీయాలకు అతీతంగా 50 సంఘాలకు పైగా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఏకతాటిపైకి వచ్చి ఆర్డిటిని పరిరక్షించుకోవాలని, అనంతపురము జిల్లాను కాపాడుకోవాలని లక్ష్యంగా ఆర్డిటి పరిరక్షణ ఫోరం గా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సీనియర్ జర్నలిస్ట్ రవిచంద్ర వ్యవహరించారు. సంఘాలన్ని కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్ టి టి సంస్థ జిల్లాలో స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు అనేక కుటుంబాల వారిని పిల్లలను పిల్లలకు ఉచిత విద్య వైద్యంను అందిస్తూ, అలాగే పేద రైతుల కొరకు మహిళల కొరకు వికలాంగుల సంక్షేమం కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం ఆల్ డి టి వారి ఎఫ్ సి ఆర్ ఏ ను బ్లాక్ చేయడం వల్ల బారినపల్లి రాకుండా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆ సంస్థను కాపాడుకోవడానికి ప్రజా సంఘాలన్నీ కలిసి కొన్ని తీర్మానాలు చేశారు. సోషల్ మీడియా వేదికగా గల్లి నుండి ఢిల్లీ దాకా చేరేలా ఆర్డిటి పరిరక్షణ అంశాన్ని వ్యక్త పరచడం, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి ఆర్ డి టి ని సంరక్షించే కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించేందుకు సమన్వయకర్తల రూపకల్పన, అనంతపురంలో భారీ ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే విధంగా ర్యాలీ నిర్వహించడం వంటి తీర్మానాలను సమిష్టిగా నిర్ణయించడం జరిగింది. ఈ దినం నుండి దశలవారీగా తీర్మానాల ప్రకారం ఉద్యమాలు జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అవసరమైతే ఢిల్లీకి కూడా వెళ్లి పి ఎం కార్యాలయం ముందు కూడా ధర్నాలు నిర్వహించేందుకు వెనకాడే ప్రసక్తే లేదని తీర్మానించారు.

## యువత కోసం మెగా జాబ్ మేళా

### పోస్టర్ను ఆవిష్కరించినజిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి

శనివారంసాయంత్రం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మెగా జాబ్ మేళా పోస్టర్ను జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ గురువారం తిరుపతి లోని గీతం స్కూల్, భవాని నగర్ సర్కిల్ నందు జరగబోయే మెగా జాబ్ మేళా కొరకు చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, మరియు చెన్నైలోని 16 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు.ఇందులో భాగంగా జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా మరియు ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని తెలిపారు వివరాలు ఇలా. రిజిస్ట్రేషన్ల లింక్:https://naipunyam.ap.gov.in/user-registration కోసం చివరి తేదీ 07-05-2025. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు.ఇతర వివరములు కొరకు సంప్రదించండి:8143576866,9177508279, 9988853335.(కాల్ సెంటర్)గమనిక: మెగా జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ, టి .ఎన్ .శోభన్ బాబు, జనరల్ మేనేజర్ డిఐసి పి. సుధాకర్, జెడ్ ఎమ్ ఏపీఐఐసి విజయ్ భారత్ రెడ్డి, డిడి సోషల్ వెల్ఫేర్ విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677